


RNI TELTEL/2024/89620

తెలంగాణ

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక




ప్రచురణ : తెలంగాణ | సంపుటి 01 | సంచిక 191 | సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు | పేజీలు - 08 | సోమవారం 31 - ఆగష్టు - 2026 | వెల రూ. 5 /-



# దేశవ్యాప్తంగా ముగిసిన నీట్ పీజీ-2026 పరీక్ష..

- మొత్తం 2.65 లక్షల మందికి పైగా హాజరైన అభ్యర్థులు
- జైపూర్‌లో విద్యుత్ అంతరాయం... 2,445 మందికి మళ్లీ పరీక్ష
- సెప్టెంబర్ 5న ప్రభావిత విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహణ
- భారీ భద్రత, నిఘా మధ్య పరీక్షలు నిర్వహించిన ఎన్‌బీఈఎంఎస్

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** దేశవ్యాప్తంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్-పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 2.65 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. అయితే, జైపూర్‌లోని ఒక పరీక్షా కేంద్రంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో అక్కడి అభ్యర్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించనున్నట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (NBEMS) ప్రకటించింది. దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 339 నగరాల్లో ఏర్పాటు చేసిన 1,111 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. మొత్తం 2.73 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 2,65,980 మంది పరీక్షకు హాజరయ్యారని అధికారిక లెక్కలు చెబుతున్నాయి. పరీక్షల నిర్వహణ ప్రక్రియ అత్యంత భద్రత నడుమ, సజావుగా సాగిందని ఎన్‌బీఈఎంఎస్ ఒక ప్రకటనలో సంతృప్తి వ్యక్తం చేసింది. పరీక్షల నిర్వహణ దేశవ్యాప్తంగా సజావుగా సాగినప్పటికీ, జైపూర్‌లోని ఒక కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అక్కడ పరీక్ష రాస్తున్న 2,445 మంది అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రభావిత విద్యార్థుల కోసం సెప్టెంబర్ 5వ తేదీ మధ్యాహ్నం తిరిగి పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ స్పష్టం చేసింది. అభ్యర్థులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, విద్యార్థులందరికీ సమాన అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బోర్డు తెలిపింది. వారికి పరీక్షా కేంద్రం వివరాలు త్వరలోనే తెలియజేస్తామని హామీ ఇచ్చింది. పరీక్షల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు ఎన్‌బీఈఎంఎస్ భారీ ఏర్పాట్లు చేసింది. దేశవ్యాప్తంగా 16 ప్రాంతీయ కమాండ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షల తీరును పర్యవేక్షించేందుకు 2,527 మంది ఫ్యాకల్టీ సభ్యులను ఇండిపెండెంట్ అప్రైజర్లుగా నియమించారు. అదనంగా, 700 మందికి పైగా డీన్లు, డైరెక్టర్లు, సీనియర్ ప్రొఫెసర్లతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు. అన్ని పరీక్షా కేంద్రాలను లైవ్ సీసీటీవీ నిఘాలో ఉంచారు. వీటిని ఢిల్లీ ద్వారకలోని ఎన్‌బీఈఎంఎస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ సెంటర్ నుంచి నిరంతరం పర్యవేక్షించారు. ఈ రియల్-టైమ్ నిఘా కోసం ఎన్‌బీఈఎంఎస్, టీసీఎస్‌కు చెందిన 190 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం పనిచేసింది. పరీక్షల నిర్వహణ విజయవంతం కావడం వెనుక భాగస్వాములైన వైద్య సంస్థలు, ఫ్యాకల్టీ, భద్రతా ఏజెన్సీలు, టెక్నాలజీ బృందాల సమన్వయం ఉందని ఎన్‌బీఈఎంఎస్ పేర్కొంది. అభ్యర్థులు చూపిన సహనానికి, విశ్వాసానికి ధన్యవాదాలు తెలుపుతూ, పరీక్షల నిర్వహణలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరి కృషిని అభినందించింది.

## ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్



2

## తమిళ కూటమిలో ముసలం.. సీఎం విజయ్ 'ప్రధాని' ప్రచారంతో కాంగ్రెస్‌లో కలవరం



- తమిళనాడులో అధికార టీవీకే-కాంగ్రెస్ కూటమిలో పొడచూపిన విభేదాలు
- సీఎం విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేయడమే అసలు కారణం
- ఈ ప్రచారంపై కాంగ్రెస్ పార్టీలో తీవ్ర అసంతృప్తి, గందరగోళం
- మోదీని ఎదుర్కోవడంలో రాహుల్‌కు ఎవరూ సాటిరారన్న కాంగ్రెస్ ఎంపీ

2

## తారుమారైన సీన్.. రష్యాకే పెట్రోల్ ఎగుమతి చేస్తున్న భారత్



- ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో రష్యాలో తీవ్రమైన పెట్రోల్ కొరత
- రష్యాకు భారీగా పెట్రోల్ ఎగుమతి చేస్తున్న భారత్
- గత రెండు నెలల్లో సుమారు 10 లక్షల బ్యారెళ్ల సరఫరా
- ఇరాన్ యుద్ధంతో రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు పెంచుకున్న భారత్
- దిగుమతులు తగ్గినా భారత్‌కు రష్యానే అతిపెద్ద చమురు సరఫరాదారు

2




## హైదరాబాద్‌లో రూ.183 కోట్ల భారీ జీఎస్టీ స్కామ్..

**వ్యాపారి ఖాతా హ్యాక్ చేసి దందా!**



- హైదరాబాద్‌లో వెలుగు చూసిన భారీ జీఎస్టీ మోసం
- వ్యాపార సంస్థ జీఎస్టీ ఖాతా హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు
- రూ.183.61 కోట్లకు 730 నకిలీ ఇన్వాయిస్‌ల సృష్టి

**నేటి శుభోదయ, హైదరాబాద్ :** హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ వ్యాపార సంస్థకు చెందిన జీఎస్టీ ఖాతాను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు, ఏకంగా రూ.183.61 కోట్ల విలువైన నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ మోసం వెనుక వ్యవస్థీకృత ముఠా హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు.

2

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి..

### - అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్

- కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి హామీ ఇచ్చింది వాస్తవమేనన్న టీపీసీసీ చీఫ్
- రాజకీయ సమీకరణాల వల్లే పదవి ఇవ్వడంలో ఆలస్యం జరిగిందని వెల్లడి
- సెప్టెంబర్ నాటికి పార్టీలోని అన్ని సమస్యలు పరిష్కారమవుతాయని ధీమా
- అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీపై వచ్చే నెలలో స్పష్టత

2



## డిజిటల్ చెల్లింపుల్లో దుమ్మురేపిన రంగారెడ్డి.. దేశంలోనే నాలుగో స్థానం!

- యూపీఐ లావాదేవీల్లో దేశంలోనే నాలుగో స్థానంలో రంగారెడ్డి జిల్లా
- గత జూలైలో రూ.35,118 కోట్ల విలువైన లావాదేవీలు నమోదు
- తొలి మూడు స్థానాల్లో బెంగుళూరు, ముంబై సబ్‌అర్బన్, పుణె జిల్లాలు
- ఫోన్‌పే వినియోగంలోనూ దేశవ్యాప్తంగా మూడో స్థానంలో రంగారెడ్డి



2

# హైదరాబాద్‌లో రూ.183 కోట్ల భారీ జీఎస్టీ స్కామ్..

## వ్యాపారి ఖాతా హ్యాక్ చేసి దందా!




**మొదటిపేజీ తరువాయి..**

### అసలేం జరిగిందంటే..!

నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన నిఖిల్ రెడ్డి, అనంతరెడ్డి అనే సోదరులు హయత్‌నగర్‌లో 'యుక్తా ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్' పేరుతో వ్యాపారం చేస్తున్నారు. ఆగస్టు 3న ఆ సంస్థ అకౌంటెంట్, జీఎస్టీ పోర్టల్‌లో లాగిన్ అయ్యేందుకు ప్రయత్నించగా సాధ్యపడలేదు. లాగిన్ వివరాలు (క్రెడెన్షియల్స్) తప్పుగా ఉన్నాయని సందేశం వచ్చింది. అనుమానంతో పరిశీలించగా, జులై 23వ తేదీనే గుర్తుతెలియని వ్యక్తులు తమ కంపెనీ జీఎస్టీ ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీని మార్చేసినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని యజమానులకు తెలియజేశారు. చార్టర్డ్ అకౌంటెంట్ సలహా మేరకు వారు జీఎస్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు జోక్యం చేసుకుని ఖాతాలోకి లాగిన్ అయిన తర్వాత అసలు మోసం బయటపడింది. ఖాతాను హ్యాక్ చేసిన దుండగులు, దాని ద్వారా రూ.183.61 కోట్ల విలువైన 730 నకిలీ ఇన్వాయిస్‌లు, ఈ-వే బిల్లులు సృష్టించినట్లు తేలింది. ధన్‌శ్రీ ఎంటర్‌ప్రైజెస్, ట్రస్ట్ ట్రేడర్స్, హిందుస్థాన్ ట్రేడర్స్ వంటి పలు సంస్థల పేర్లతో ఈ నకిలీ బిల్లులను తయారు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పొంది, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించడమే ఈ మోసం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని తెలుస్తోంది.

### విచారణలో కీలక అంశాలు

ఈ కేసులో నేరగాళ్లు అనుసరించిన విధానం అధికారులను సైతం ఆశ్చర్యపరిచింది. సాధారణంగా జరిగే మోసాల్లా నకిలీ జీఎస్టీ నంబర్‌ను సృష్టించకుండా, ఇప్పటికే వ్యాపారం చేస్తున్న అసలైన సంస్థ ఖాతానే లక్ష్యంగా చేసుకున్నారు. ఖాతాను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, దాని ద్వారా భారీగా నకిలీ లావాదేవీలు జరిపారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఎవరున్నారు? ఈ ఫేక్ బిల్లుల ద్వారా ఎంత మొత్తం క్లెయిమ్ చేశారు? వాస్తవంగా ప్రభుత్వానికి ఎంత నష్టం వాటిల్లింది? అనే కోణాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఓ వ్యవస్థీకృత సైబర్ ముఠా ప్రమేయం ఉన్నట్లు బలంగా అనుమానిస్తున్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి.. అసలు విషయం చెప్పిన మహేశ్ గౌడ్

**మొదటిపేజీ తరువాయి..** తెలంగాణ కాంగ్రెస్‌లో నెలకొన్న అంతర్గత పరిణామాలపై టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చింది నిజమేనని ఆయన అంగీకరించారు. అదే సమయంలో, పార్టీలో నెలకొన్న చిన్న చిన్న అసంతృప్తులు, నామినేటెడ్ పదవుల భర్తీ వంటి అంశాలన్నీ సెప్టెంబర్ నాటికి కొలిక్కి వస్తాయని స్పష్టం చేశారు. పార్టీలోని నాయకుల అసంతృప్తిపై మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీ ఒక మహాసముద్రం లాంటిది. ఇక్కడ నాయకులకు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం ఉంటుంది. అయితే, అదే సమయంలో పార్టీ క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యం" అని పేర్కొన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇస్తామని హామీ ఇచ్చామని, అయితే కొన్ని రాజకీయ సమీకరణాల కారణంగా ఆలస్యం జరిగిందని వివరించారు. రాజకీయాల్లో ఉన్నప్పుడు ఓపిక చాలా అవసరమని ఆయన సూచించారు. మంత్రులు కొండా సురేఖ, చిన్నారెడ్డి వంటి నేతల విషయంలో నెలకొన్న వివాదాలపై అడిగినప్పుడు, ఆ అంశాలను పార్టీ అధిష్ఠానం చూసుకుంటోందని మహేశ్ గౌడ్ తెలిపారు. పార్టీలో ఏవైనా భేదాభిప్రాయాలు ఉంటే వాటిని కూర్చొని మాట్లాడుకుని పరిష్కరించుకుంటామని, సమన్వయంతో ముందుకు సాగుతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సెప్టెంబర్ నెలలో పార్టీలోని సమస్యలన్నీ పూర్తిగా పరిష్కారమవుతాయని, నాయకుల అసంతృప్తి తొలగిపోతుందని, నామినేటెడ్ పదవుల భర్తీ కూడా పూర్తవుతుందని ఆయన స్పష్టం చేశారు. మహేశ్ గౌడ్ చేసిన ఈ వ్యాఖ్యలతో తెలంగాణ రాజకీయాల్లో మరోసారి మంత్రివర్గ విస్తరణపై చర్చ ఊపందుకుంది. సెప్టెంబర్‌లో జరగబోయే కేబినెట్ విస్తరణలో రాజగోపాల్ రెడ్డికి బెర్త్ ఖాయమనే ఊహాగానాలు బలపడ్డాయి.

# ప్రధాని మోదీకి అత్యున్నత పౌర పురస్కారం ప్రదానం చేసిన ఉజ్బెకిస్థాన్

**మొదటిపేజీ తరువాయి..** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్థాన్ తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' ఆర్డర్‌తో ఆయన్ను సత్కరించింది. ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన విశేష కృషికి గుర్తింపుగా ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారంతో, ప్రధాని మోదీ ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న భారత నేతగా తన రికార్డును మరింత పదిలం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆయన 30కి పైగా ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. గత జులైలోనే ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆ దేశ అత్యున్నత పురస్కారం 'బింటాంగ్ ఆదిపుర్న'ను మోదీకి బహూకరించిన విషయం తెలిసిందే.



రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్‌లో ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు మిర్జియోయెవ్ స్వయంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ఇరు నేతల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తన పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ ఓ ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించారు. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 52 మంది యోగా అభ్యాసకులు ఇందులో పాల్గొన్నారు. వారి ప్రదర్శనను ప్రశంసించిన మోదీ, ఉజ్బెకిస్థాన్‌ను యోగాతో అనుసంధానిస్తున్నందుకు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. 'ఉజ్బెకిస్థాన్ యోగాను ప్రేమిస్తోంది!' అంటూ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఆరుగురు క్రీడాకారులు కూడా ఈ ప్రదర్శనలో ఉండటం విశేషం.

# తమిళ కూటమిలో ముసలం.. సీఎం విజయ్ 'ప్రధాని' ప్రచారంతో కాంగ్రెస్‌లో కలవరం

**మొదటిపేజీ తరువాయి..** తమిళనాడులో అధికారంలో ఉన్న 'తమిళగ వెట్రి కళగం' (టీవీకే), దాని మిత్రపక్షం కాంగ్రెస్ మధ్య రాజకీయ విభేదాలు బహిర్గతమవుతున్నాయి. ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్‌ను దేశ ప్రధాని అభ్యర్థిగా చిత్రీకరిస్తూ కొందరు టీవీకే నేతలు, మద్దతుదారులు చేస్తున్న ప్రచారం కూటమిలో తీవ్ర కలకలం రేపుతోంది. ఈ పరిణామంపై కాంగ్రెస్ అధిష్ఠానం తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. విజయ్‌ను ప్రధానిగా ప్రొజెక్ట్ చేస్తూ సాగుతున్న ఈ ప్రచారం వెనుక పార్టీ నాయకత్వాన్ని ఆకట్టుకోవాలనుకునే కొందరు టీవీకే నేతల ప్రయత్నం ఉన్నప్పటికీ, ఇది కూటమి జాతీయ రాజకీయ వైఖరిపై గందరగోళం సృష్టిస్తుందని కాంగ్రెస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. తొలుత అసెంబ్లీలో మంత్రులు, ఎమ్మెల్యేలు విజయ్‌పై ప్రశంసలకే పరిమితమైన ఈ అంశం, ఇప్పుడు బహిరంగ ప్రదేశాల్లో పోస్టర్లు, ఉత్తర భారత దేశంలో ప్రచార వీడియోల రూపంలోకి విస్తరించింది. ఇది బీజేపీకి ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది. ఇటీవల ఓ టెలివిజన్ ఛానల్ నిర్వహించిన సర్వే ఈ వివాదానికి మరింత ఆజ్యం పోసింది. ప్రధాని అభ్యర్థిగా ఎవరికి మద్దతిస్తారని అడిగిన ప్రశ్నకు, రాహుల్ గాంధీ తర్వాత 9 శాతం మద్దతుతో విజయ్ మూడో స్థానంలో నిలిచారు. టీవీకే-కాంగ్రెస్ కూటమి అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే విజయ్‌ను ప్రధాని అభ్యర్థిగా ప్రచారం చేయడంపై కాంగ్రెస్ నేతలు అసహనంగా ఉన్నారు. మంత్రులు అభిమానుల్లా వ్యవహరిస్తున్నారని తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మాణికం ఠాగూర్ ఇటీవల చేసిన విమర్శలు ఈ అసంతృప్తిని స్పష్టం చేస్తున్నాయి. గతంలో రాహుల్ గాంధీని ప్రధాని అభ్యర్థిగా సమర్థించిన డీఎంకేతో పొత్తును వదులుకుని కాంగ్రెస్ పార్టీ టీవీకేతో చేతులు కలపడం గమనార్హం. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలు కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారాయి. కాంగ్రెస్ ఎంపీ జోతిమణి మాట్లాడుతూ, విజయ్ ప్రచారం ఒక ఎన్నికల వ్యూహమేనని, అయితే నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని ఎదుర్కోవడంలో రాహుల్ గాంధీకి ఎవరూ సాటిరారని స్పష్టం చేశారు. ఈ వివాదంపై శనివారం మధురైలో రాష్ట్ర మంత్రి నిర్మల్ కుమార్ స్పందిస్తూ.. విజయ్ పట్ల దేశ వ్యాప్తంగా ప్రజలకు ఆకాంక్షలు ఉన్నాయని, రాజకీయ పరిస్థితులను బట్టి సీఎం విజయ్ సరైన నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ అంశంపై ఇప్పుడు చర్చ అనవసరమని ఆయన అన్నారు. వాస్తవానికి జాతీయ స్థాయిలో రాహుల్‌ను ముందుంచి, దక్షిణాదిలో విజయ్ ప్రజాదరణను ఉపయోగించుకోవాలన్నది కాంగ్రెస్ వ్యూహం. కానీ, తాజా పరిణామాలతో ఆ వ్యూహం దెబ్బతిని, కూటమి భవిష్యత్తు, నాయకత్వ ప్రాధాన్యతలపై నీలినీడలు కమ్ముకున్నాయి.

# తారుమారైన సీన్.. రష్యాకే పెట్రోల్ ఎగుమతి చేస్తున్న భారత్

**మొదటిపేజీ తరువాయి..** అంతర్జాతీయ ఇంధన మార్కెట్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. సాధారణంగా ముడి చమురు కోసం రష్యాపై ఆధారపడే భారత్, ఇప్పుడు అదే రష్యాకు పెట్రోల్ ఎగుమతి చేసే కీలక దేశంగా అవతరించింది. ఉక్రెయిన్ డ్రోన్ దాడులతో రష్యాలోని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) తీవ్రంగా దెబ్బతినడమే ఇందుకు ప్రధాన కారణం. దీంతో ఏర్పడిన తీవ్రమైన ఇంధన కొరతను అధిగమించేందుకు రష్యా, భారత్ నుంచి పెట్రోల్‌ను దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఎనర్జీ అనలిటిక్స్ సంస్థ వోర్టెక్సా నివేదిక ప్రకారం.. గత రెండు నెలల్లో (జులై-ఆగస్టు) రష్యా రిఫైనరీలపై సుమారు 32 సార్లు డ్రోన్ దాడులు జరిగాయి. దీనివల్ల దేశీయంగా పెట్రోల్ ఉత్పత్తి ఏకంగా 70% పడిపోయింది. ఫలితంగా రష్యాలోని పెట్రోల్ బంకుల వద్ద వాహనాలు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. ఈ సంక్షోభాన్ని ఎదుర్కొనేందుకు రష్యా ప్రభుత్వం తన దేశం నుంచి పెట్రోల్, డీజిల్ ఎగుమతులను నిషేధించింది. ఈ నేపథ్యంలో భారత్ గత రెండు నెలల్లో దాదాపు 10 లక్షల బ్యారెళ్ల పెట్రోల్‌ను రష్యాకు సరఫరా చేసింది. భారత్‌తో పాటు తుర్కియే, మొరాకో కూడా రష్యాకు ఇంధనాన్ని అందిస్తున్నాయి. గుజరాత్‌లోని వడినార్‌లో ఉన్న నయారా ఎనర్జీ రిఫైనరీ నుంచే ఈ ఎగుమతుల్లో ఎక్కువ భాగం జరిగినట్లు వాణిజ్య వరాలు తెలిపాయి. ఈ రిఫైనరీలో రష్యా ప్రభుత్వ రంగ సంస్థ రాస్‌నెఫ్ట్‌కు వాటా ఉండటం గమనార్హం. మరోవైపు, ప్రపంచంలో మూడో అతిపెద్ద రిఫైనర్‌గా ఉన్న భారత్ తన సామర్థ్యాన్ని 272 ఎంఎంటీపీఏ నుంచి 300 ఎంఎంటీపీఏకు పెంచుకోవడం ద్వారా గ్లోబల్ రిఫైనింగ్ హబ్‌గా తన స్థానాన్ని పటిష్ఠం చేసుకుంటోందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి ఇటీవల పేర్కొన్నారు. అదే సమయంలో ఇరాన్ యుద్ధం, హర్మూజ్ జలసంధి మూసివేత వంటి పరిణామాల నేపథ్యంలో భారత్ తన ముడి చమురు దిగుమతులను కూడా విస్తృతం చేసుకుంది. ఒకప్పుడు 27 దేశాల నుంచి ముడి చమురును దిగుమతి చేసుకున్న భారత్, ఇప్పుడు 41 దేశాల నుంచి కొనుగోలు చేస్తోంది. హర్మూజ్ జలసంధి ద్వారా రవాణా నిలిచిపోవడంతో, రష్యా నుంచి భారత్ ముడి చమురు దిగుమతులు రికార్డు స్థాయికి చేరాయి. అయితే, కెప్లర్ డేటా ప్రకారం ఆగస్టులో దిగుమతులు కాస్త తగ్గి 2.1 మిలియన్ బ్యారెళ్లకు చేరాయి. అయినప్పటికీ, దేశ మొత్తం దిగుమతుల్లో 40% వాటాతో భారత్‌కు అతిపెద్ద ముడి చమురు సరఫరాదారుగా రష్యానే కొనసాగుతోంది.

# డిజిటల్ చెల్లింపుల్లో దుమ్మురేపిన రంగారెడ్డి.. దేశంలోనే నాలుగో స్థానం!

**మొదటిపేజీ తరువాయి..** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలకమైన రంగారెడ్డి జిల్లా, డిజిటల్ చెల్లింపుల రంగంలోనూ తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోంది. ఐటీ, ఫార్మా, ఏరోస్పేస్ వంటి పరిశ్రమలకు కేంద్రంగా ఉన్న ఈ జిల్లా, యూపీఐ లావాదేవీల్లో దేశంలోనే అగ్రగామి జిల్లాల్లో ఒకటిగా నిలిచింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) తాజాగా విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. గత జులై నెలలో రంగారెడ్డి జిల్లాలో రూ.35,118.87 కోట్ల విలువైన యూపీఐ లావాదేవీలు జరిగాయి. ఈ ఘనతతో దేశంలోనే నాలుగో అతిపెద్ద కేంద్రంగా నిలిచింది. ఈ జాబితాలో కర్ణాటకలోని బెంగుళూరు అర్బన్ జిల్లా రూ.96,153.36 కోట్ల లావాదేవీలతో అగ్రస్థానంలో ఉండగా, మహారాష్ట్రకు చెందిన ముంబై సబ్‌అర్బన్ (రూ.61,755.96 కోట్లు), పుణె (రూ.51,264.87 కోట్లు) జిల్లాలు రెండు, మూడు స్థానాలను దక్కించుకున్నాయి. రంగారెడ్డి తర్వాత చెన్నై (రూ.31,849.98 కోట్లు) ఐదో స్థానంలో నిలిచింది. తెలంగాణ నుంచే మేడ్చల్-మల్కాజ్‌గిరి (రూ.31,747.90 కోట్లు), హైదరాబాద్ (రూ.24,939 కోట్లు) జిల్లాలు సైతం వరుసగా ఆరు, ఎనిమిదో స్థానాల్లో ఉండటం విశేషం.

### 'ఫోన్‌పే' వినియోగంలోనూ అదరగొట్టిన రంగారెడ్డి జిల్లా

ఇదే క్రమంలో ప్రముఖ డిజిటల్ పేమెంట్ యాప్ 'ఫోన్‌పే' వినియోగంలోనూ రంగారెడ్డి జిల్లా అదరగొట్టింది. గత త్రైమాసికంలో ఒక్క ఫోన్‌పే ద్వారానే రూ.1.04 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు జరిపి దేశంలోనే మూడో స్థానాన్ని కైవసం చేసుకుంది. జిల్లాలో విస్తరిస్తున్న పారిశ్రామిక, సేవా రంగాలు డిజిటల్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి దోహదం చేస్తున్నాయని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.

# తల్లిదండ్రులు విద్యార్థులు గుర్తుతెరగాలి

**ఖమ్మం, ఆగష్టు 30, నేటి శుభోదయ :**
కళాశాలలకు విద్యార్థులు చెల్లించాల్సిన ఫీజులు ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో విద్యార్థుల బ్యాంక్ ఖాతాలకి ఇటీవల కొంత నిధులను ప్రభుత్వం విడుదల చేసింది. విద్యార్థుల ఖాతాలలో చెల్లించిన డబ్బులను తిరిగి వారు ఫీజు రూపేనా కళాశాలలకు విధిగా చెల్లించవలసిన అవసరం ఉంటుంది. విద్యార్థులు విద్యార్థి తల్లిదండ్రులు కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజులను వెంటనే కట్టాల్సిన అవసరం ఉంది. విద్యార్థులకే కాక తల్లిదండ్రులకు కూడా బాధ్యత ఎంతైనా ఉంది. విద్యార్థుల ఖాతాలో పడిన డబ్బును వెంటనే ఫీజు రూపేనా కాలేజీకి చెల్లించాల్సిందే. గతంలో విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారి ఒరిజినల్ సర్టిఫికెట్లను వారి భవిష్యత్తు దృశ్యా ఇవ్వటం జరిగింది వారి ద్వారా హామీ పత్రాలను తీసుకోవడం జరిగింది. కళాశాలలు వారి కర్తవ్యాన్ని ఏ విధంగా నిర్వహించాయో విద్యార్థులు సైతం తల్లిదండ్రుల సైతం ప్రభుత్వం మీ ఖాతాల వేసిన డబ్బులను చెల్లించాల్సిన బాధ్యత మనది. సర్టిఫికెట్లు విద్యార్థులకు కళాశాలలు ఇచ్చే విషయంలో తల్లిదండ్రులు విద్యార్థులు కళాశాలల ఎదుట నిరసనలు ధర్నాలు ప్రదర్శించారు. ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించిన వెంటనే మీ ఖాతాలో పడేయండి పడే విధంగా చూస్తామని తల్లిదండ్రులు విద్యార్థులు హామీ ఇచ్చారు. దీని గుర్తెరిగి విద్యార్థులు తల్లిదండ్రులు కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజులు తక్షణమే చెల్లించాలి. ఇప్పటికే కొందరు విద్యార్థిని విద్యార్థులు తమ వంతు కర్తవ్యం బ్యాంక్ ఖాతాలో ఫీజు రియంబర్స్మెంట్ ను కళాశాలల ఫీజుగా కడుతున్నారు. కొంతమంది విద్యార్థులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే కళాశాలకు చెల్లించాల్సిన ఫీజులు చెల్లించాల్సిన అవసరం ఉందని కొందరు కోరుతున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పడిన చెల్లించకుండా కాలయాపన చేస్తూ వృధా ఖర్చులు చేసి కాళాశాలపై నిందలు వేస్తే చర్యలు తీసుకునేందుకు సైతం వెనుకాడని స్థితి ఉంది. ప్రభుత్వం సైతం కళాశాలల ఫీజులను కట్టేయాలని సూచిస్తుంది. కళాశాలలకు ఫీజులు కడితేనే కళాశాల నిర్వహణ తోపాటు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి పెండింగ్ లో ఉన్న బకాయిలను చెల్లించే అవకాశం ఉంటుంది. కావున తల్లిదండ్రులు సైతం గుర్తు ఎరిగి చెల్లాసిన బాధ్యత కూడా వారిపై ఉంది. ఒకవేళ విద్యార్థులు చెల్లించనట్లయితే చెల్లించే బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలి ఎందుకంటే ప్రభుత్వం వారి ఖాతాలో వేసింది. కనుక ఇప్పుడు కాకపోయినా ఎప్పటికైనా తప్పనిసరిగా విధిగా ఫీజు కట్టాల్సిన బాధ్యత విద్యార్థులపై వారి తల్లిదండ్రులకు ఉంది అని గమనించాలి.

# తలసేమియా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి

- **బాధితుల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక**
- **సంకల్ప వార్షికోత్సవంలో సీటీసీ అడిషనల్ డీసీపీ ఈ.విజయ్‌బాబు, జీజీహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్**





**ఖమ్మం, ఆగష్టు 30, నేటి శుభోదయ :**
తలసేమియా వ్యాధి నిర్మూలనకు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా పనిచేయాలని, బాధితులకు అండగా నిలిచి వారి జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన వేడుక అని సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్ బాబు పేర్కొన్నారు. సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ 16వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం ఖమ్మంలో ఘనంగా నిర్వహించారు. సంస్థ ఫౌండర్ అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఈ.విజయ్‌బాబు మాట్లాడుతూ కేవలం వార్షికోత్సవాలు జరుపుకోవడమే కాకుండా, తలసేమియా బాధితుల సంఖ్యను తగ్గించేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. సంకల్ప సంస్థ గత 16 ఏళ్లుగా అందిస్తున్న సేవలు మార్గదర్శనీయం అనీ కొనియాడారు. రక్తం కొరతతో ఏ ఒక్క తలసేమియా చిన్నారి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో పోలీస్ శాఖ తరఫున ఎల్లప్పుడూ పూర్తి సహకారం అందిస్తున్నామని, భవిష్యత్తులోనూ తమ మద్దతు కొనసాగుతుందని హామీ ఇచ్చారు. రక్తదానం చేయడం వల్ల ఒక ప్రాణాన్ని కాపాడవచ్చనే అవగాహనను ప్రతి ఒక్కరిలోనూ పెంచాలని ఆయన పిలుపునిచ్చారు. తలసేమియా బాధితులకు మెరుగైన జీవనాన్ని, భరోసాని అందించడమే మనందరి ప్రధాన లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.పిల్లల ఆరోగ్యంతో పాటు ఉన్నత భవిష్యత్తు ముఖ్యం..
సమాజంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను అధిగమిస్తూ పిల్లలు ఉన్నతమైన భవిష్యత్తును సాధించాలని ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి (జీజీహెచ్) డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. సొంత కుటుంబ సభ్యుల సమస్యలనే పట్టించుకోలేని వర్తమాన సమాజంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు రవి, అనిత బాధ్యతాయుతంగా పిల్లల సంక్షేమం కోసం సేవలు అందించడం విశేషమన్నారు. పిల్లలను సమాజంలో ఇతరులతో సమానంగా చూడాలని, వారి ఆరోగ్యం, భవిష్యత్తు పట్ల సమాజం సానుకూల దృక్పథంతో ముందుకు రావాలన్నారు.పిల్లలతో ముఖాముఖి..
కార్యక్రమంలో భాగంగా డాక్టర్ కిరణ్ కుమార్ తలసేమియా చిన్నారులతో నేరుగా ముచ్చటించి, వారి భవిష్యత్ లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల తమ లక్ష్యాలను సాధించాలని, పూర్తి ధైర్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఏఆర్ ఆర్ఐ కామరాజు మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు ఎప్పుడు రక్తం అవసరమైనా రక్తదానం చేసేందుకు తాము సిద్ధంగా ఉంటామని అన్నారు. సేవా కార్యక్రమాలు నిర్వహించే సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థకు సహకారం అందిండం ద్వారా తాము సేవలో భాగం అవుతున్నామని, ఇది మానసిక సంతృప్తినిస్తుందని అన్నారు. అనంతరం రక్తదాతలను, చిన్నారుల కోసం సంస్థకు సహకారం అందిస్తున్న దాతలను ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో చిన్నారులు తమ ఆటపాటలతో అలరించారు.
ఈ కార్యక్రమంలో డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, ప్రముఖ విద్యావేత్తలు భాగ్య, మమత, సామాజికవేత్త అనురాధ, సంస్థ బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్‌భాస్కర్, ఆర్.కస్తూరి, పి.వంశీకిరీటి, సువర్ణకుమారి, ఏఆర్ కానిస్టేబర్ క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : కలెక్టర్ అంకిత్.

**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
ఆగస్టు 31న సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని తెలిపారు.ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన లిఖితపూర్వక ఫిర్యాదులను ప్రజావాణిలో సమర్పించాలని సూచించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే స్వీకరించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయం, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంతో పాటు అన్ని మండల పరిషత్ కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.




# ఆరోపణలు అవాస్తవం

- **పువ్వాడ ఉదయ్‌నగర్ ఘటనతో నాకు సంబంధం లేదు**
- **కూల్చివేతలపై సర్పంచ్ సిద్ధిక్ స్పష్టత**
- **స్వార్థ రాజకీయాలతోనే అసత్య ప్రచారం**



**ఖమ్మం, ఆగష్టు 30, నేటి శుభోదయ :**
ఖమ్మం సమీపంలోని పువ్వాడ ఉదయ్‌నగర్‌లో ఇటీవల చోటుచేసుకున్న ఇళ్ల కూల్చివేత ఘటనతో తనకు గానీ, కాంగ్రెస్ పార్టీకి గానీ ఎలాంటి సంబంధం లేదని సర్పంచ్ సిద్ధిక్ స్పష్టం చేశారు. ఈ ఘటనను రాజకీయంగా వాడుకుంటూ కొంతమంది నాయకులు, కుల, ప్రజా సంఘాల ప్రతినిధులు తనపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సిద్ధిక్ మాట్లాడుతూ పువ్వాడ ఉదయ్‌నగర్‌లో జరిగిన కూల్చివేతల విషయంలో తనను, కాంగ్రెస్ పార్టీని, తన అనుచరులను అనవసరంగా వివాదంలోకి లాగుతున్నారని అన్నారు. వాస్తవాలను తెలుసుకోకుండా తనపై ఆరోపణలు చేయడం సరికాదని పేర్కొన్నారు.

**– చట్టపరమైన ప్రక్రియ ఆధారంగానే చర్యలు**

ఇళ్ల కూల్చివేతకు సంబంధించిన చర్యలు చేపట్టిన వారు తమ వద్ద ఉన్న పత్రాలు, ఆధారాలు, సంబంధిత నిబంధనల ప్రకారమే వ్యవహరించారని సిద్ధిక్ తెలిపారు. ఈ వ్యవహారంలో తనకు ఎలాంటి వ్యక్తిగత ప్రమేయం లేదని స్పష్టం చేశారు.రాజకీయ ప్రయోజనాల కోసమే ప్రచారం చేస్తూ తనపై అభియోగం మోపడం సరైంది కాదు అన్నారు. కొంతమంది వ్యక్తులు రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ ఘటనను వివాదాస్పదం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. తన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసే ఉద్దేశంతోనే తనపై బురదజల్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ప్రజలు ఇటువంటి ప్రచారాలను నమ్మకుండా వాస్తవాలను తెలుసుకోవాలని కోరారు.వాస్తవాలు వెలుగులోకి రావాలి అని, ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులు, బాధితులు, ఇతర వర్గాల నుంచి వాస్తవాలను తెలుసుకున్న తర్వాతే ఒక నిర్ణయానికి రావాలని సర్పంచ్ సిధిక్ సూచించారు. తనపై చేస్తున్న ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవనీ, వాస్తవాలు బయటకు వస్తే అసలు విషయం ప్రజలకు స్పష్టమవుతుందని ఆయన అన్నారు.పువ్వాడ ఉదయ్‌నగర్ ఘటనపై అనవసర రాజకీయ విమర్శలు, అసత్య ప్రచారాలకు స్వస్తి పలికి వాస్తవ పరిస్థితులపై దృష్టి సారించాలని సర్పంచ్ సిద్ధిక్ విజ్ఞప్తి చేశారు.

# ఏఐయుకెఎస్ జనరల్ కౌన్సిల్‌కు తరలిన నేతలు



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 30,నేటి శుభోదయ**
కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన అఖిల భారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) ఆర్మూర్ డివిజన్ జనరల్ కౌన్సిల్ సమావేశానికి సిరికొండ మండలానికి చెందిన ఏఐయుకెఎస్ నాయకులు తరలివెళ్లారు. జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్, జిల్లా నాయకులు ఎం. నారగౌడ్ ఆధ్వర్యంలో జిల్లా ఉపాధ్యక్షులు జీ. నడ్పి నర్సయ్య, సిరికొండ మండల నాయకులు బి. కిషోర్, జీ. సాయారెడ్డి, ఎం. పండరి, ఇస్త్రీ గంగాధర్, జంగల్ రాజు తదితరులు జనరల్ కౌన్సిల్‌కు హాజరయ్యేందుకు వెళ్లారు.ఈ సందర్భంగా ఏఐయుకెఎస్ జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్, జిల్లా నాయకులు ఎం. నారగౌడ్ మాట్లాడుతూ.. రైతాంగ సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించిన ఏఐయుకెఎస్ గత ఉద్యమాలను సమీక్షించుకోవడంతో పాటు, భవిష్యత్‌లో చేపట్టాల్సిన రైతాంగ ఉద్యమాలను రూపొందించుకోవడం కోసమే డివిజన్ జనరల్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతాంగ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా భవిష్యత్‌లో మరిన్ని ఉద్యమాలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించుకోనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ జనరల్ కౌన్సిల్‌లో ఏఐయుకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. ప్రభాకర్ “రైతాంగ పోరాటాలు – మన కర్తవ్యం” అనే అంశంపై ప్రసంగించనున్నట్లు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, వానరాశి వెంకటేష్



**తలకొండపల్లి, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన బొల్లు యాదమ్మ, శ్రీనివాస్ యాదవ్ దంపతుల కుమారుడు ప్రసాద్ వివాహం లహరితో వైభవంగా జరిగింది.ఊర్కకొండ మండలం జగబోయిన్ పల్లి గేట్ సమీపంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో నిర్వహించిన ఈ వివాహ వేడుకకు తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్, శ్రీనివాస్ యాదవ్, బి.ఆర్.ఎస్ యువ నాయకుడు వానరాశి వెంకటేష్ హాజరయ్యారు. కల్యాణ వేదికపై నూతన వధూవరులను వారు అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శివ, విజయ్ కుమార్, బాలకృష్ణయ్య, సిహెచ్ విష్ణువర్ధన్, శేఖర్ యాదవ్, రాజు గుప్తా,పెంటయ్య గౌడ్, గోవర్ధన్ గౌడ్, పాండు, రాజశేఖర్ యాదవ్, మల్లేష్ యాదవ్,వినోద్ యాదవ్‌తో పాటు పలువురు బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వినాయక్‌నగర్ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**నేరెడ్ మెట్ , ఆగస్టు 30 , నేటి శుభోదయ :**
వినాయక్‌నగర్ టూ వీలర్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్ష పదవికి సి.హెచ్. శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జనరల్ సెక్రటరీ పదవికి నిర్వహించిన ఎన్నికల్లో భీమన్ నరేష్ విజయం సాధించి జనరల్ సెక్రటరీగా ఎన్నికయ్యారు.అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అడ్వైజర్‌గా జి. రాజేష్, వైస్ ప్రెసిడెంట్లుగా చంద్రయ్య, నాగేందర్, ట్రెజరర్‌గా షేక్ ఫరీద్, జాయింట్ సెక్రటరీలుగా సాగర్, బి. రాజు ఎన్నికయ్యారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా సురేష్, మురళి, కిషోర్, రామ్మోహన్ బాధ్యతలు స్వీకరించారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అసోసియేషన్ సభ్యులు అభినందించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ టూ వీలర్ మెకానిక్‌ల సంక్షేమానికి ప్రాధాన్యత నిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. అసోసియేషన్‌ను మరింత బలోపేతం చేసి, సభ్యుల అభ్యున్నతి కోసం ఐక్యంగా పని చేస్తామని పేర్కొన్నారు.

## శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో ఘనంగా శ్రావణ మాస ఉత్సవాలు





**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
పాల్వంచ పట్టణం లోని గాంధీనగర్ 44వ డివిజన్‌లో 1951లో పెద్ద పాలచెట్టు కింద వెలసిన శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. శ్రావణ మాసం మూడో ఆదివారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పానకాలు సమర్పించడంతో పాటు కోడిపుంజులు, మేకపోతులతో మొక్కులు చెల్లించుకున్నారు. పూజారి గడ్డం భాస్కర్‌దాసు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త చింతలచెరువు రామ్మూర్తి దంపతులతో పాటు సీహెచ్ శకుంతల దంపతులు, దాట్ల ముత్తమ్మ దంపతులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించి భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## కొలువుల పేరుతో ఎర.. కోట్లలో దందా...

- భద్రాచలంలో రూ.10 కోట్ల ఉద్యోగాల కుంభకోణం?
- ఎమ్మెల్యే పాత్రపై అనుమానాలు: బీఆర్ఎస్ నేతలు



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అక్రమ వసూళ్లు, పైరవీలకు అడ్డాగా మారిందని, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి సుమారు రూ.10 కోట్లు వసూలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్ ఆరోపించారు. తెలంగాణ టూరిజం హోటల్ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకుడు మానే రామకృష్ణతో కలిసి ఆయన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుపై తీవ్ర విమర్శలు చేశారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేస్తున్న వ్యక్తి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపించారు. పేద కుటుంబాలకు చెందిన యువతను నమ్మించి వారి భవిష్యత్తుతో చెలగాటమాడారని మండిపడ్డారు.

**ఎమ్మెల్యేకు తెలియకుండానే జరిగిందా?**
క్యాంపు కార్యాలయంలోనే ఉంటూ ఇంత పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతుంటే ఎమ్మెల్యేకు తెలియకుండా ఇదంతా జరిగిందా అని రాంప్రసాద్ ప్రశ్నించారు. ఈ వ్యవహారం వెనుక ఎమ్మెల్యే పాత్రపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు.

**ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్**
రూ.10 కోట్లుగా ఆరోపిస్తున్న ఉద్యోగాల వసూళ్ల వ్యవహారంపై ఉన్నతస్థాయి, నిష్పక్షపాత విచారణ జరిపించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. వసూళ్లకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. తనకు ఎలాంటి సంబంధం లేదని ఎమ్మెల్యే భావిస్తే, ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిపై స్వయంగా పోలీసులకు ఫిర్యాదు చేయాలని రాంప్రసాద్ సవాల్ చేశారు.బాధితులకు డబ్బు తిరిగి ఇప్పించే వరకు, నిందితులకు శిక్ష పడే వరకు బీఆర్ఎస్ వారి తరఫున పోరాడుతుందని స్పష్టం చేశారు. ఉద్యోగాల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేశారన్న ఆరోపణలు భద్రాచలంలో రాజకీయంగా కలకలం రేపుతున్నాయి. అధికార యంత్రాంగం, ఎమ్మెల్యే ఈ ఆరోపణలపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## కేశంపేటలో యోగా కేంద్రం ప్రారంభం.. ఆరోగ్యకర జీవనానికి శ్రీకారం





**కేశంపేట, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
కేశంపేట మండల కేంద్రంలో ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు ఉచితంగా యోగా శిక్షణ అందించేందుకు నూతన యోగా కేంద్రాన్ని ప్రారంభించారు. పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ప్రారంభ కార్యక్రమానికి కేశంపేట మండల సీఐ నరహరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పతాంజలి యోగ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సూరం రామయ్య జ్యోతి ప్రజ్వలన చేసి యోగా కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా యోగా శిక్షకులు కుక్కల నరసింహ వివిధ యోగా ఆసనాలతో పాటు నౌలీ క్రియను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. యోగా సాధనకు సంబంధించిన పలు అంశాలను కార్యక్రమంలో వివరించారు. నిత్య జీవితంలో యోగాను భాగంగా చేసుకోవడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందించుకోవచ్చని సీఐ నరహరి తెలిపారు. ప్రస్తుత జీవనశైలిలో పెరుగుతున్న ఒత్తిడిని తగ్గించుకోవడానికి యోగా ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ నిపుణుల సూచనలతో యోగా సాధన చేయాలని సూచించారు.కేశంపేటలో ఉచిత యోగా కేంద్రం అందుబాటులోకి రావడం ప్రజలకు ఆరోగ్య పరంగా ఉపయోగకరమైన విషయమని నిర్వాహకులు తెలిపారు. కేంద్రంలో క్రమం తప్పకుండా శిక్షణ పొందుతూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్, మహిళా సంఘం అధ్యక్షురాలు అనసూయమ్మ, మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, పవన్ కుమార్ రెడ్డి, మల్లేష్, శ్యాంసుందర్ రెడ్డి, శ్రీ శివ సీతరామాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి అమ్రేష్, వాలీబాల్ యూత్ ఆర్గనైజర్ కాడెమోని యాదయ్య, గంప వినయ్ కుమార్, ఎల్ఐసీ ఏజెంట్ గుంటి ఆంజనేయులు, గుంటి కుమార్, ఎండి గౌస్, మంగలి రామచంద్రయ్య, మంగలి చంద్రకళ, దిదియాల ఉజ్వల్, కానిస్టేబుల్ దొబ్బల శివుడు తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ విమర్శలకు కాంగ్రెస్ నేతల ఘాటైన కౌంటర్.

### - ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్.



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
కాంగ్రెస్ పార్టీ, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపై బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని భద్రాచలం సర్పంచ్ పూనం కృష్ణ, తెలంగాణ రాష్ట్ర పెరిక కార్పొరేషన్ డెవలప్‌మెంట్ వైస్ చైర్మన్ బుడగం శ్రీనివాస్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మాజీ ఎస్సీ సెల్ చైర్మన్ చింతీరాల రవికుమార్ అన్నారు.నవాబుకు కాంగ్రెస్‌తో ఎలాంటి సంబంధం లేదని, పార్టీకి నచ్చని కారణంగానే అతడిని తొలగించామని తెలిపారు. భరత్‌కు కూడా కాంగ్రెస్ సభ్యత్వం లేదని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేకు సీసీగా కళ్యాణ్‌ను నియమించింది బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు కాదా? అని ప్రశ్నించారు. వాస్తవాలు తెలుసుకోకుండా కాంగ్రెస్, ఎమ్మెల్యేపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.పంచాయతీ ఎన్నికల్లో 20 వార్డుల్లో ఒక్క వార్డు మాత్రమే గెలిచిన వారు ప్రజల మద్దతుతో ఎన్నికైన ఎమ్మెల్యేను విమర్శించడం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా భద్రాచలం అభివృద్ధికి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని, ప్రస్తుతం అభివృద్ధి పనులు వేగం పుంజుకోవడంతో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.భద్రాచలంలో గతంలో జరిగిన సెటిల్మెంట్లు, దందాల గురించి ప్రజలకు పూర్తిగా తెలుసన్నారు. ఇసుక ర్యాంపు వ్యవహారాన్ని ప్రజలు వ్యతిరేకించిన విషయాన్ని గుర్తుచేశారు. “మీరు మర్చిపోయినా ప్రజలు మర్చిపోలేదు” అన్నారు.వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే 25 వేల ఓట్లతో ఓడిపోతారని బీఆర్ఎస్ నేతలు చేసిన వ్యాఖ్యలను తిప్పికొడుతూ, తమ పార్టీకి డిపాజిట్లు కూడా దక్కవని ఘాటుగా వ్యాఖ్యానించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపై నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని, ఇతర నియోజకవర్గాల నుంచి వచ్చే స్క్రిప్టులను చదివే రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.ప్రజల శుభకార్యాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించడం భారతీయ సంస్కృతిలో సహజమని, దానిని కూడా రాజకీయ కోణంలో చూడటం సరికాదన్నారు. గతంలో తమ పార్టీ కార్యాలయ పరిస్థితి గురించి ప్రజలకు తెలుసని, అలాంటి వారు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై మాట్లాడే నైతిక హక్కు లేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుపై ఆధారాలు లేని ఆరోపణలు, వ్యక్తిగత విమర్శలు ఇకనైనా మానుకోవాలని హెచ్చరించారు. “కాంగ్రెస్ పార్టీ జోలికి వచ్చినా.. ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేసినా సహించేది లేదు. ప్రజల కోసం నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలి. లేదంటే ప్రజలే తగిన సమాధానం చెబుతారు. ఖబడ్దార్!” అని వారు హెచ్చరించారు.

## జర్నలిస్ట్ సత్యానందం కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ ఆర్థిక సహాయం

### - పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన భాగం రాధాకృష్ణ




**బోనకల్,ఆగస్టు 30, నేటి శుభోదయ :** మండల పరిధిలోని గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన విజన్ ఆంధ్రా దినపత్రిక విలేకరి మందా సత్యానందం ఆగస్టు 3న జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబం విషాదంలో మునిగింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచేందుకు భాగం సేవా ఫౌండేషన్ ముందుకు వచ్చింది.స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి ద్వారా సత్యానందం కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ భాగం రాకేష్, భాగం సేవా ఫౌండేషన్ ద్వారా సహాయం అందించేందుకు ముందుకొచ్చారు. ఆదివారం ఆయన తండ్రి భాగం రాధాకృష్ణ సత్యానందం కుటుంబాన్ని పరామర్శించి, సత్యానందం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా భాగం రాధాకృష్ణ మాట్లాడుతూ సత్యానందం రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సత్యానందం కుటుంబానికి భాగం సేవా ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా ఆయన పిల్లల చదువులకు అవసరమైన పుస్తకాలు, విద్యకు సంబంధించిన ఖర్చులను ఫౌండేషన్ తరఫున భరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కుటుంబానికి భవిష్యత్తులో ఎలాంటి సమస్య వచ్చినా తమను సంప్రదిస్తే తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.విలేకరి కుటుంబానికి ఆపద సమయంలో అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్న భాగం సేవా ఫౌండేషన్‌ను పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దేగల వేలాద్రి,గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ రాథోడ్,బడే,రామిశెట్టి రవి,గ్రామ సర్పంచ్ మందా కరుణ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదు అందిన 24 గంటలలో DCM EICHER వాహనం దొంగలించిన దొంగ అరెస్ట్ : ఇన్స్పెక్టర్ డి. వెంకటేశం






**సంగారెడ్డి, ఆగస్టు 30, నేటి శుభోదయ :** సుమారు 12 లక్షలు విలువ గల DCM EICHER వాహనం స్వాధీనంతేదీ: 27.08.2026 నాడు రాత్రి సమయంలో సదాశివపేట పట్టణం PSML బైపాస్ దగ్గరలో గల అమ్మ ఒడి రెస్టారెంట్ వెనకాల పార్క్ చేసి ఉన్న DCM EICHER వెహికిల్ నెంబర్ TS15UD1956 గల దానిని ఎవరో గుర్తుతెలియని దొంగలు దొంగలించినారు అని తేదీ 29.08.2026 నాడు పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగ కేసు నమోదు చేసిన ఇన్స్పెక్టర్ డి. వెంకటేష్ దర్యాప్తులో భాగంగా వెంటనే ఎస్సై లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో క్రైమ్ టీం ని ఏర్పాటు చేసి పట్టణం లోని CC కెమెరాల, సాంకేతిక ఆధారాలతో నిందితుడిని పట్టుకుని అతని వద్ద నుంచి సుమారు 12 లక్షలు విలువ గల DCM EICHER వాహనంను నిందితుని నుంచి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు నారాయఖేడ్ మండలం సతేగామ గ్రామానికి చెందిన మంగలి గోపాల్ తండ్రి యాదయ్య అను అతను గత కొన్ని నెలలుగా భార్యతో సంసారం విషయంలో గొడవపడి వారికి దూరంగా ఉంటున్నాడు. అతడికి మద్యం తాగడం, సిగరెట్టు వంటి దురలవాట్లు, బలాదూర్ తిరగడం, అతడు చేసే పని వలన అతడికి వచ్చే ఆదాయం అతనికి జల్సాలకు సరిపోకపోవడంతో ఏదైనా వాహనం దొంగలించి అమ్ముకుందాం అనుకొని ఇంతకుముందు అతడు పని చేసిన బ్రిక్స్ కంపెనీలోని రాత్రి సమయంలో అమ్మ ఒడి వెనకాల పార్క్ చేశారని తెలిసి అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో ఐచర్ వెహికల్ ని దొంగతలించుకొని వెళ్లిపోయాడు. సదాశివపేట పోలీసు వారు పిర్యాదు అందిన 24 గంటల్లోనే సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడిని పట్టుకొని అతని వద్ద నుంచి దొంగిలించిన DCM EICHER వాహనం ని స్వాధీనం చేసుకొని నిందితుడిని జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ వెంకటేష్ సదాశివపేట పరిసర ప్రాంత ప్రజలకు వారి ఇంటి ముందు, షాప్ ల దేగ్గారా సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా సూచించారు. ఇట్టి కేసును 24 గంటల్లోనే చేదించినందుకు సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గారు ఇన్స్పెక్టర్ వెంకటేష్, ఎస్సై లక్ష్మారెడ్డి, ఐడి పార్టీ HC రామకృష్ణ, PC వెంకటేశం, అమానుల్లా, నహిద్ పాషా లను అభినందించారు.

## చిటమట వాగుపై వెంటనే బ్రిడ్జిమరమ్మాత్తులు చేపట్టాలి

### - అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న న్యావనంది, పిప్పిరి గ్రామస్థులు







**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 30, నేటి శుభోదయ :** సిరికొండ మండలం న్యా వనంది నుంచి పిప్పిరి గ్రామానికి వెళ్లే రహదారిలో ఉన్న చిటమట వాగుపై ఉన్న బ్రిడ్జి అధ్వానంగా తయారైందని, వెంటనే అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టాలని స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.ఏళ్లు గడుస్తున్నా, పలువురు ప్రజాప్రతినిధులు మారినా వాగు పరిస్థితి మాత్రం మారడం లేదని గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు. వర్ష కాలం వచ్చిందంటే చాలు ఈ వాగు గుండా ప్రయాణించడం ప్రాణసంకటంగా మారుతోందని వాపోతున్నారు.పిప్పిరి గ్రామానికి వెళ్లేందుకు మాత్రమే కాకుండా, ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రి లక్ష్మీనరసింహా స్వామి ఆలయ సందర్శనకు వెళ్లే భక్తులకు ఇది అత్యంత ప్రధాన రహదారి. నిత్యం పదుల సంఖ్యలో వాహనాలు, భక్తులు, పాఠశాల విద్యార్థులు ఈ మార్గం ద్వారానే ప్రయాణిస్తుంటారు. రహదారి బాగులేక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి చిటమట వాగు బ్రిడ్జికి శాశ్వత మరమ్మత్తులు పూర్తి చేసి, రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని గ్రామస్థులు హెచ్చరించారు.

## నిరుపేద కుటుంబానికి సొంతింటి కల సాకారం..



**కేశంపేట, ఆగస్టు 30, నేటి శుభోదయ :** బోదునంపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన నూతన ఇందిరమ్మ ఇల్లును గ్రామ సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాలుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న వెంకటాపురం భారతమ్మ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో వారి సొంతింటి కల సాకారమైంది. నూతన ఇంటిని ప్రారంభించడంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎదిరే నాగేశ్వర్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా గ్రామస్థాయిలో కృషి చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు.తమ కుటుంబానికి సొంతింటి కలను నిజం చేసినందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు లబ్ధిదారు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మెయిల్ గిరి యాదగిరి, వెంకటాపురం నరసింహ, వెంకటాపురం శ్రీను, బాయి గడ్డ యాదగిరి, లబ్ధిదారు కుటుంబ సభ్యులు వెంకటాపురం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాయి గణేష్ షాపింగ్ మాల్ వార్షికోత్సవ వేడుకలు.

- వినియోగదారుల నమ్మకం సాయి గణేష్ షాపింగ్ మాల్ అమ్మకం
- సాయి గణేష్ యజమాని మల్లికార్జున్.



**సంగారెడ్డి, ఆగస్టు 30, నేటి శుభోదయ :** సదాశివపేట పట్టణంలోని సాయి గణేష్ షాపింగ్ మాల్ మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాల్ ఆవరణలో లక్కీ డ్రా విజేతలను ప్రకటించి, విజేతలకు స్కూటీలను అందజేశారు. వినియోగదారుల ఆదరణతో వార్షికోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు యాజమాన్యం తెలిపింది.లక్కీ డ్రాకు వినియోగదారుల నుంచి మంచి స్పందన లభించిందని తెలిపారు. వినియోగదారుల నమ్మకంతోనే సాయి గణేష్ షాపింగ్ మాల్ అమ్మకాలు నిర్వహిస్తున్నాయన్నారు. కార్యక్రమంలో మాల్ యాజమాన్య సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా దుర్గామాత పోచమ్మ తల్లి విగ్ర హా ప్రాణ ప్రతిష్ట మహో



**సంగారెడ్డి, ఆగస్టు 30, నేటి శుభోదయ:** సదాశివపేట పట్టణ పరిధిలో హనుమాన్ నగర్ కాలనీలో శ్రీ దుర్గమాత శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమంలో ఆహ్వాన భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం నాడు ఉదయం నుండి అమ్మవారికి అభిషేక కార్యక్రమము మరియు చండీ ఆహ్వాన కార్యక్రమము జరుపబడినది తదుపరి ధాన్యాధివాసము జలాదివాసము కుంకుమార్చన కార్యక్రమాలు జరిగినాయి మహిళలు అందరు కూడా ఈ యొక్క కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాలొని అమ్మవారి యొక్క ఆశీస్సులు పొందినారు రేపు అనగా సోమవారం తేదీ 31. 8 .26 నాడు ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమం ఉన్నది కావున భక్త మహాశయులందరూ కూడా పాల్గొని దుర్గామాత పోచమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరుతున్నాం.ఈ కార్యక్రమంలో సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, సోమశేఖర్, ప్రవీణ్ కుమార్, రామచంద్రావు, రమేష్ గౌడ్, ఎంకతల్ శ్రీకాంత్ గౌడ్, వీరేశం, శ్రీనివాస్ సూర్యప్రకాష్ బి. శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, శంకర్ గౌడ్, హనుమంత్ రెడ్డి, జైరాములు, రాంరెడ్డి, జైపాల్, సంగమేశ్వర్ రెడ్డి, అయ్యప్ప పంతులు, సంగమేశ్, శివకోటి తదితరులు భక్తజనం పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్

- సాయి గణేష్ షాపింగ్ మాల్ యజమాని రావులపల్లి మల్లికార్జున్ గుప్తా




**సంగారెడ్డి, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
సదాశివపేట లోపలి కోటలోని హనుమాన్ మందిరం లో ఆదివారం నాడు మందిరం ఆవరణ సమీపంలో పూల మొక్కలు నాటడం జరిగింది.ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పట్లూరి నాగరాజు గౌడ్ మరియు పోల మనోహర్, గాజుల అశోక్, సాయి గణేష్ డ్రెస్సెస్ ప్రొప్రైటర్ మల్లికార్జున్, ఆలయ ప్రధాన అర్చకులు చంద్ర శేఖర్ చేతుల మీదుగా ఆలయ ఆవరణం చుట్టూ పూల మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు నాగారం శ్రీనివాస్ మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షణంగా ఉంచినట్లయితే సకాలంలో వర్షాలు కురిసే పాడి పంటలతో రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.

# జూలపల్లిలో ప్రగతి శకమ్: రోడ్ల శంకుస్థాపన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం, ఎమ్మెల్యే కసిరెడ్డి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
తలకొండపల్లి మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వంలో చేయలేని పనులను సులభంగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, నేడు జూలపల్లి గ్రామపం చాయతీలో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు,అర్హులైన లబ్దిదారులకు కేటాయించిన నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి మధ్యాహ్నం 2:00 గంటలకు హాజరై గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరుగుతుంది. జూలపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు స్థానిక నాయకులు తెలిపారు.ఈ ప్రగతి ఉత్సవానికి మండలం లోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ పిలుపునిచ్చింది.

# రంగారెడ్డి జిల్లా జట్లకు కెప్టెన్లుగా వెల్జాల్ అక్క,తమ్ముడు! సెమీస్‌లో 'అత్య పత్య' జట్లు!






**తలకొండపల్లి, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామ పీఎం శ్రీ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో మంచి నైపుణ్యం సాధిస్తున్నారు.నిర్మల్ జిల్లా కేంద్రంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ అత్య పత్య (Atya Patya) స్టేట్స్ ఛాంపియన్‌షిప్–2026 పోటీల్లో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరుస్తున్నారు. గ్రామానికి చెందిన కటికల శ్రీను సంతానమైన అక్కాతమ్ముడు ఈ పోటీల్లో రంగారెడ్డి జిల్లా జట్లకు సారథ్యం వహిస్తూ గ్రామానికే కాకుండా జిల్లాకే గర్వకారణంగా నిలిచారు.వెల్జాల్ పీఎం సిరి ఉన్నత పాఠశాలలో చదువుతున్న అక్క కె. స్పందన యాదవ్ బాలికల జట్టుకు, తమ్ముడు కె. చందు యాదవ్ బాలుర జట్టుకు కెప్టెన్లుగా ఎంపికై రాష్ట్ర స్థాయి జట్లను ముందుండి నడిపిస్తున్నారు. వీరి నాయకత్వంలో రంగారెడ్డి జిల్లా బాయ్స్, గర్ల్స్ జట్లు మైదానంలో ప్రత్యర్థులపై పైచేయి సాధిస్తూ దూసుకుపోతున్నాయి.శనివారం జరిగిన హోరాహోరీ పోరులో రెండు జట్లు అద్భుత విజయాలను నమోదు చేసి సెమీఫైనల్‌కు అర్హత సాధించాయి. ఒకే ఇంటికి చెందిన అక్కాతమ్ముడు రెండు జట్లకు కెప్టెన్లుగా వ్యవహరిస్తూ సెమీస్‌కు చేర్చడం విశేషం.పాఠశాల పీడీ హర్షం:తమ పాఠశాల విద్యార్థులు స్పందన యాదవ్, చందు యాదవ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో జట్లను ముందుండి నడిపించడమే కాకుండా, సెమీఫైనల్‌కు చేర్చడం పట్ల పీఎం సిరి ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ (పీడీ) పరమేష్ ఒక ప్రకటనలో తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని ఆయన పేర్కొన్నారు. సెమీస్‌లోనూ గెలిచి ఈ అక్కాతమ్ముడు తెలంగాణకు కప్పు అందిస్తారనే నమ్మకం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి జట్లకు కెప్టెన్లుగా వ్యవహరిస్తూ సెమీస్‌కు చేరిన విద్యార్థులకు గ్రామ పెద్దలు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, క్రీడాభిమానులు అభినందనలు తెలుపుతున్నారు

# మాలావత్ బిక్కన్ నాయక్ మృతికి ప్రగాఢ సంతాపం



**నిజామాబాద్ రూరల్ సిరికొండ, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
సిరికొండ మండలం లోని పందిమడుగు గ్రామ మాజీ సర్పంచ్ కీ.శే. మాలావత్ బాన్నాజీ నాయక్ గారి కుమారుడు మాలావత్ బిక్కన్ నాయక్ అకాల మరణం పట్ల పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పందిమడుగు గ్రామంలో నిర్వహించిన కర్మకాండ కార్యక్రమానికి హాజరై, మృతుడి కుమారుడు, యువ నాయకులు మాలావత్ రాజేందర్ ను పరామర్శించి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. హైదరాబాద్ నుండి పందిమడుగు గ్రామానికి విచ్చేసిన జరుపుల గోవిందు, ఐ ఆర్ ఎస్ , కాంగ్రెస్ కోఆర్డినేటర్, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం, మాలావత్ పవన్, టీపీఓ , రాజేందర్, మంగళం చైర్మన్, తిరుపతి, రామ్మూర్తి, జీవన్, ఎ యి తదితరులు కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బిక్కన్ నాయక్ అకాల మరణం కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.కార్యక్రమంలో వివిధ గ్రామాల పెద్దలు, సిరికొండ మండల నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# శంషాబాద్ లో బీఆర్ఎస్ బస్తీ బాట

## - ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు



**రాజేంద్ర నగర్,ఆగస్టు 30, నేటి శుభోదయ :**
బీఆర్ఎస్ శంషాబాద్ 118వ డివిజన్ ఆధ్వర్యంలో యాదవ్ బస్తీలో బస్తీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కాలనీల్లో పర్యటించి స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.శానిటేషన్,మంచినీటి సరఫరా,రోడ్లు, డ్రైనేజీ,మున్సిపల్ నీటి సరఫరా తదితర సమస్యలపై ప్రజల నుంచి వివరాలను సేకరించారు.సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని బీఆర్ఎస్ శంషాబాద్118వ డివిజన్ అధ్యక్షులు కొల్లన్ ప్రదీప్ రెడ్డి అన్నగారు ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజల సమస్యలను కేవలం వినడమే కాకుండా..వాటి పరిష్కారం కోసం అధికారులను నిరంతరం ప్రశ్నించి సమస్యలను పరిష్కరించడమే బస్తీ బాట లక్ష్యం అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మహేష్ యాదవ్,జనరల్ సెక్రటరీ రాహుల్ అప్ప,వెంకటేష్, లక్ష్మణ్,లీగల్ సెల్ అధ్యక్షుడు జయకృష్ణ గౌడ్,బిసి అధ్యక్షుడు అర్జున్,యూత్ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్,సాతంరాయి సీనియర్ నాయకులు ప్రభాకర్,రాజు,వాజిద్,రవి,సీనియర్ నాయకులు జగదీష్ గౌడ్,వై.శ్రీనివాస్ నాయక్,ప్రవీణ్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.ప్రజల మధ్యకు.. సమస్యల పరిష్కారం కోసం..ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ బస్తీ బాట కార్యక్రమాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ శంషాబాద్ 118వ డివిజన్ నాయకులు తెలిపారు.

# ఉచిత మేఘ ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన



**నిజామాబాద్, ఆగస్ట్ 30, నేటి శుభోదయ :**
నిజామాబాదు జిల్లా జక్రాన్ పల్లి మండలంలోని గన్య నాయక్ తండాలో ఉచిత మేఘ ఆరోగ్య శిభిరంకి విశేష ఆదరణ లభించింది.ఆదివారం డాక్టర్ ఆజ్మీర ప్రకాష్,డాక్టర్ అజ్మీర శైలజ ఆధ్వర్యంలో కీర్తిశేషులు తల్లి దూరి బాయి,తండ్రి బిక్యా నాయక్ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన శిబిరంలో లక్ష్మి శైలజ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్,మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ హైదరాబాద్,నిజామాబాదు ప్రముఖ వైద్యులైన డాక్టర్ శైలజ స్త్రీ రోగ నిపుణురాలు,కళ్యాణి,చంద్రమోహన్,హృదయ నిపుణులు కూరుపాటి కార్తీక్,కళ్యాణ్,ఊపిరి తిత్తుల నిపుణులు రాజేశ్వర్,వైష్ణవి,అతిర,ప్రభుత్వ మెడికల్ కాలేజీ సహాయక ప్రొఫెసర్ సుజాత తదితరులు పాల్గొని రోగులకు ఉచితంగా మందులు అంధజేశారు.డా,అజ్మీర ప్రకాష్ పుట్టిన ఊరికి ఉప కారంలో భాగంగా ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలో ప్రముఖ డాక్టర్ల బృందంతో ఇలాంటి మెడికల్ క్యాంపు నిర్వహిస్తూ పేషెంట్లకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం అభినంద నీయమని కొనియాడారు.గ్రామానికి రూ.2,30,000/- "వైకుంఠ రథం"చేయించి ఇచ్చారని,ఊర్లో పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉచితంగా దుస్తులు,పెన్నులు,బుక్స్ పంపిణి చేస్తున్నారని,పైగా ఒకే కుటుంబంలో అందరూ డాక్టర్లే నని చెందర్ నాయక్,శంకర్ నాయక్ వివరించారు.డా,ప్రకాష్ హైదరాబాద్ లో సూరారం లో మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రిలో హృదయ రోగుల సీనియర్ కన్సల్టెంట్ 2010 లో చేరి ఈ రోజు వరకు 12,000 కంటే ఎక్కువ ఓపెన్ హార్ట్ సర్జరీల తో పాటు గుండె (హార్ట్) లో స్టంట్స్ వేయడంతో ఎందరో మందికి ప్రాణాలు కాపాడిన "వైద్య నారాయనో హరి" అంటూ మా తాండ లో పుట్టిన "దేవుడని" చెప్పుకుంటారు.పేదల పెన్నిధి డా.అజ్మీరా ప్రకాష్ : నేటి సమాజానికి ఉపయోగపడే విధంగా ఒకే కుటుంబంలో ఐదుగురు డాక్టర్లు కావడం ఈప్రాంతానికే గర్వ కారణమని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ నేషనల్ యూత్ ప్రాజెక్ట్ యునైటెడ్ నేషన్స్ ఆఫ్ యూత్ ఆర్గనై జేషన్ దక్షిణ ఆసియా మైత్రి సదస్సు అధ్యక్షులు మోతె రామ గౌడ్,సెక్రెటరీ జనరల్ బ్రహ్మ రౌతు నర్సింగ్ రావు హర్షం వ్యక్తం చేశారు.

# ఆలయ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు..

## - ధన్వంతరి ఆరాధనోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్..

**నిజామాబాద్, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
రాఘవేంద్ర స్వామి మఠం అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తానని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ తెలిపారు.నగరంలోని సుభాష్ నగర్ లో గల రాఘవేంద్ర స్వామి మఠంలో గత మూడు రోజులుగా కొనసాగుతున్న ధన్వంతరి ఆరాధన ఉత్సవాల్లో ఆదివారం ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....గత సంవత్సరం శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థ శ్రీపాదుల వారి కరకముల చేత ధన్వంతరి స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన అత్యంత వైభవంగా నిర్వహించాలని గుర్తు చేశారు.దేశంలోనే రెండో ధన్వంతరి ఆలయం కావడం ఇందూరు ప్రజల అదృష్టం అన్నారు.ప్రజల ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారూ.నూతన ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్



నాగోల్ల లక్ష్మీనారాయణ,బీజేపీ నాయకులు పవన్ ముందడ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాకు మద్దతుగా మణికొండలో హైడ్రా ర్యాలీ

- **ప్రజా ఆస్తుల పరిరక్షణకు ప్రజల సంఘీభావంగా భారీగా పాల్గొన్న కాలనీల ప్రతినిధులు,స్థానికులు**




**రాజేంద్ర నగర్, ఆగస్టు 30, నేటి శుభోదయ :** తెలంగాణ ప్రభుత్వ ఆస్తులను,ప్రజల సంపదను,చెరువులు,కుంటలు,నాలాలు,పార్కులు,స్మశాన స్థలాలను కబ్జాదారుల చెర నుంచి విముక్తి చేసి,వాటిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువస్తూ ప్రజా ప్రయోజనాల కోసం పనిచేస్తున్న హైడ్రాకు మద్దతుగా మణికొండలో వాక్ విత్ హైదరాబాద్ వీ సపోర్ట్"హైడ్రా" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మణికొండ మర్రిచెట్టు వద్ద ప్రారంభమైన ర్యాలీ పంచవటి కాలనీ మీదుగా హుడా కాలనీ వరకు కొనసాగింది.వివిధ కాలనీలకు చెందిన రెసిడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులు,స్థానిక ప్రజలు,మహిళలు,యువత,సీనియర్ సిటిజన్లు,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని హైడ్రాకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.ఈ కార్యక్రమం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర మీడియా కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ వాసిరెడ్డి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.హైడ్రా సేవలు చిరస్మరణీయం..వాసిరెడ్డి నరేష్.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు వాసిరెడ్డి నరేష్,సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు,తానాషా నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దామరాజు సీతారాం దాస్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వ ఆస్తులను,ప్రజల సంపదను,చెరువులు,కుంటలు,నాలాలు వంటి ప్రజా వనరులను కబ్జాదారుల కబంధ హస్తాల నుంచి విముక్తి చేసి తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకువస్తున్న హైడ్రా సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజా ఆస్తుల సంరక్షణే ధ్యేయంగా,అవినీతికి తావివ్వకుండా,ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా,నిస్వార్థంగా,నిర్విరామంగా,పారదర్శకంగా హైడ్రా పనిచేస్తున్న తీరు అభినందనీయం.ప్రజా ప్రయోజనాల కోసం పనిచేసే ఇలాంటి సంస్థ అవసరం ఎంతైనా ఉంది" అని వారు పేర్కొన్నారు.హైడ్రా కమిషనర్ ఏ.వి.రంగనాథ్ నేతృత్వంలో చెరువులు,కుంటలు,నాలాలు,పార్కులు,స్మశాన స్థలాలు తదితర ప్రజా ఆస్తుల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను ప్రజలు హర్షిస్తున్నారని తెలిపారు.ఇన్నాళ్లు ప్రజా ఆస్తులను ఆక్రమించి యథేచ్ఛగా వ్యవహరించిన కబ్జాదారుల్లో హైడ్రా చర్యలు భయాన్ని కలిగిస్తున్నాయి.ముఖ్యంగా పార్కులు,స్మశాన స్థలాలు,చెరువులు,కుంటలను ఆక్రమించిన వారి గుండెల్లో రంగనాథ్ నేతృత్వంలోని హైడ్రా చర్యలు రైళ్లు పరిగెత్తిస్తున్నాయి" అని అన్నారు.ప్రకృతి వనరుల పరిరక్షణే భవిష్యత్ తరాల భద్రత చెరువులు,కుంటలు,నాలాలు కేవలం నీటి వనరులు మాత్రమే కాదని,అవి నగర పర్యావరణ వ్యవస్థకు కీలకమైనవని నాయకులు పేర్కొన్నారు.వాటిని కాపాడటం ద్వారా వరదల సమస్యను తగ్గించడంతో పాటు భవిష్యత్ తరాలకు సురక్షితమైన,ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించవచ్చని తెలిపారు.అభివృద్ధి అవసరమే..కానీ ప్రజా ఆస్తులను,ప్రకృతి వనరులను నాశనం చేసి చేసే అభివృద్ధి ఎవరికీ ఉపయోగపడదు.ప్రజా ఆస్తులు ప్రజలకే చెందాలి.వాటిని కాపాడే ప్రతి చర్యకు ప్రజలు అండగా నిలవాలి" అని వారు అన్నారు.భారీగా పాల్గొన్న కాలనీల ప్రతినిధులు.ఈ కార్యక్రమంలో హుడా కాలనీ అధ్యక్షులు దాస్,వెంకటేశ్వరరావు,అల్కాపూరి టౌన్షిప్ నుంచి రవి,ప్రజా సేవా సమితి సలహాదారుడు,సీనియర్ జర్నలిస్ట్ తిప్పరాజు రమేష్ బాబు,అధ్యక్షుడు రాజేష్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి సత్య సీతారామ రాజు,సంఘ సేవకులు మొహమ్మద్ ఇక్బాల్,శివ శంకర్ రావు,హుస్సేన్,ఎమ్మార్పీఎస్ నాయకుడు కుమ్మరి సత్యనారాయణ,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఇందిరా,కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షులు సావిత్రి, ప్రభావతి,మాజీ ఎంపీటీసీ రాజు,చిత్రపురి కాలనీకి చెందిన రాము తదితరులు పాల్గొన్నారు.అలాగే పంచవటి కాలనీ,శివాజీ నగర్,ఎంప్లాయిస్ కాలనీ,షిరిడి సాయి నగర్,హనుమాన్ నగర్,శివపురి కాలనీ,చైతన్య కాలనీ,భాగ్యలక్ష్మి కాలనీ,పంచవటి కాలనీ,శ్రీనివాస కాలనీ,శ్రీ లక్ష్మి నగర్ కాలనీ తదితర ప్రాంతాల నుంచి అసోసియేషన్ ప్రతినిధులు,సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు,సీనియర్ సిటిజన్లు,మహిళలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా పాల్గొన్న ప్రతినిధులు ప్రజా ఆస్తుల పరిరక్షణ,చెరువులు,కుంటలు,నాలాల సంరక్షణ కోసం హైడ్రా చేపడుతున్న చర్యలకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు.

# పేదల సమస్యల పరిష్కారమే నా లక్ష్యం. : భుక్యా వీరభద్రం



**ఏన్కూర్, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
పేదల కష్టాలను తన కష్టాలు గా భావిస్తూ వారికి అండగా నిలుస్తున్న నాయకుడు భుక్యా వీరభద్రం అని పలువురు పేర్కొంటున్నారు. పేదల సమస్యలను తెలుసుకునేందుకు ప్రజల్లోకి వెళ్తున్న ఆయనను గుర్తించిన కిన్నెరా సామ్రాజ్యం ఆత్మీయంగా మొక్కజొన్న కంకిని అందించిన ఘటన హృదయాన్ని హత్తుకుంది.ఈ సందర్భంగా కిన్నె రా సామ్రాజ్యం తన కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను భుక్యా వీరభద్రంతో పంచుకున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని, తమలాంటి పేదల బాధలను పట్టించుకునే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను ఓపికగా విన్న వీరభద్రం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం భుక్యా వీరభద్రం మాట్లాడుతూ.. "ప్రతి పేదవాడి సమస్యను నా సమస్యగా భావిస్తాను. అవసరమైతే ప్రభుత్వం మెడలు వంచైనా ప్రజల సమస్యలకు పరిష్కారం సాధించే వరకు పోరాడుతాను. పేదలకు గుండె ధైర్యంగా నిలుస్తాను. ప్రతి పేద కుటుంబంలో అన్నలా అండగా ఉంటాను" అని హామీ ఇచ్చారు.ప్రజల కన్నీళ్లు తుడవడ మే తన లక్ష్యమని, పేదలకు న్యాయం జరిగే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తానని భుక్యా వీరభద్రం స్పష్టం చేశారు.

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

- **అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం: కంఠం శిరీష కృష్ణారెడ్డి**



**శామీర్‌పేట, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
ఇందిరమ్మ ఇళ్ల పథకం పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేస్తోందని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ 12వ వార్డు యాడారం గ్రామంలో మద్దుల నారం రెడ్డి–లక్ష్మి దంపతులు నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్‌తో కలిసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కంఠం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. సొంత ఇల్లు ప్రతి కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవాన్ని కల్పిస్తుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు సొంత గృహాలు నిర్మించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు.ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుని గృహప్రవేశం చేసుకున్న మద్దుల నారం రెడ్డి–లక్ష్మి కుటుంబానికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు లింగోళ్ల హనుమాన్ దాస్, సామల జశ్వంత్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ తుంకి బిక్షపతి, మాజీ సర్పంచ్ యంజాల సుజాత రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అబ్బాగౌని భాస్కర్ గౌడ్, కొమ్ము వినోద్, చిటుకుల రాజశేఖర్ రెడ్డి, పిట్ల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కళాకారుడు



**ఖమ్మం, ఆగష్టు 30, నేటి శుభోదయ :** స్వరమధురిమ కల్చరల్స్ అధ్యక్షుడు,గాయకుడు ఇసనపల్లి నగేష్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. శనివారం రాత్రి ఖమ్మం నుంచి తన స్వగ్రామమైన ఏన్కూరు మండలంలోని తిమ్మారావుపేటకు వెళ్తున్న క్రమంలో మార్గం మధ్యలో ఎదురుగా అతి వేగంగా వస్తున్న టూ వీలర్ ఢీ కొనడంతో ఆయన తలకు బలమైన గాయమై కిందపడిపోగా వెంటనే ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. వైద్యుల చికిత్స కొనసాగుతోంది కాగా పరిస్థితి తీవ్రంగా వుండడంతో హైదరాబాద్ కు తరలించబోతున్నట్టు గాయకులు వీవీ రెడ్డి,యం.నాగభూషణం తెలిపారు.ఈ సందర్భంగా ఖమ్మం కళాకారులు ఆసుపత్రిలో నగేష్ ని పరామర్శించారు.

# సంచార జాతుల పిల్లల విద్యకు అమెరికా యువతి సేవలకు ప్రశంసాపత్రం





**నేరెడ్ మెట్, ఆగస్టు 30, నేటి శుభోదయ :**
సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల పిల్లల విద్యా అభివృద్ధికి విశేష సేవలు అందిస్తున్న అమెరికాలోని కాలిఫోర్నియా నివాసి అవనా వంగిపురంకు ప్రశంసా, గుర్తింపు పత్రం అందజేశారు. జాతీయ విముక్త, సంచార మరియు అర్ధ సంచార జాతుల కమిషన్ మాజీ చైర్మన్, పద్మశ్రీ భికు రామ్‌జీ ఇదాతే ఆమె సేవలను ప్రత్యేకంగా అభినందించారు.హైదరాబాద్ నేరేడ్‌మెట్‌లోని సంచార జాతుల బాలుర ఉచిత వసతి గృహంలో నివసిస్తున్న విద్యార్థులకు గత రెండేళ్లుగా ప్రతి శనివారం, ఆదివారం ఆన్‌లైన్ ద్వారా ఇంగ్లీష్, వ్యాకరణం, పఠన నైపుణ్యాలు, బహిరంగ ప్రసంగం, సాధారణ జ్ఞానం తదితర అంశాల్లో అవనా శిక్షణ అందిస్తున్నారు. ఆమె బోధనతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరిగి, ఇంగ్లీష్‌లో మాట్లాడే సామర్థ్యం మెరుగుపడిందని ప్రశంసాపత్రంలో పేర్కొన్నారు.కాలిఫోర్నియా–హైదరాబాద్ మధ్య వేల కిలోమీటర్ల దూరం ఉన్నప్పటికీ సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు. వెనుకబడిన వర్గాల పిల్లలకు ప్రపంచవ్యాప్తంగా యువత సేవలందించేలా ఏఐ ఆధారిత ఉచిత ఆన్‌లైన్ విద్యా వేదికను రూపొందించాలనే ఆమె సంకల్పాన్ని కూడా ప్రశంసించారు. సంచార, అర్ధ సంచార, విముక్త జాతుల పిల్లల విద్యా సాధికారత కోసం ఆమె అందిస్తున్న సేవలు మరెందరికో స్ఫూర్తిగా నిలుస్తాయని భికు రామ్‌జీ ఇదాతే పేర్కొన్నారు.

# ఖమ్మం నగరంలో ఘనంగా బోనాల పండుగ జాతరలు





**ఖమ్మం, ఆగష్టు 30, నేటి శుభోదయ :**
ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్, 53వ డివిజన్‌లలో బోనాల పండుగ జాతరలను భక్తిశ్రద్ధలతో, పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు పాల్గొని భక్తులతో కలిసి బోనాల ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి పగడాల నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీక బోనాల పండుగ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆడబిడ్డలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందన్నారు.ప్రతి ఇంటిపై అమ్మవారి ఆశీస్సులు ఉండి, ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆకాంక్షించారు. బోనాల పండుగను పురస్కరించుకుని కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ఆయన హృదయపూర్వక బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పాలడుగు పాపారావు, పగడాల శ్రీవిద్య, నాయకులు ఖయూమ్,వడ్డేల్లి వెంకటనారాయణ ,చెవుల శ్రీనివాస్ యాదవ్ ,బొమ్మ శ్రీను ,బొమ్మ వెంకన్న ,బొమ్మ మల్లయ్య ,శ్రీశేలం, ఆలకుంట రవి, ఎల్లయ్య, శ్రీను, వెంకన్న, రామకృష్ణ, యేసు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్పూర్ లో ఘనంగా మల్లన్న గుట్ట బోనాలు





**రాజేంద్రనగర్,ఆగస్టు30, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ కిస్మత్పూర్ 122 డివిజన్ పరిధిలో ఘనంగా మల్లన్న బోనాలను కిస్మత్పూర్ యాదవ కులస్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే తొట్టెల ఊరేగింపు నిర్వహించి గ్రామస్తులందరూ తొట్టెల ఊరేగింపులో పాల్గొనడం జరిగింది అనంతరం మల్లన్నకు, ఎల్లమ్మకి బోనాలు సమర్పించడం జరిగింది.మల్లన్న బోనాలకు బండ్లగూడ కార్పొరేషన్ పరిధిలోని వివిధ పార్టీల నాయకులు,ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు,యువకులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.ప్రతి సంవత్సరం యాదవ కులస్తులు ఆనవాయితీగా మల్లన్న గుట్ట బోనాలను నిర్వహిస్తూ ఉంటారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

## మోడల్ మార్కెట్ ప్రజలకే వినియోగించాలి

**- కౌకూర్‌లో నాలుగో రోజూ ధర్నా**



**నేరెడ్ మెట్, ఆగస్టు 30, నేటి శుభోదయ** కౌకూర్ మోడల్ మార్కెట్ భవనాన్ని ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి కేటాయించడాన్ని వ్యతిరేకిస్తూ స్థానికులు చేపట్టిన నిరసన నాలుగో రోజూ కొనసాగింది. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, సామాజిక కార్యకర్త తుడిమెళ్ల మల్లికార్జున్ ఆధ్వర్యంలో స్థానికులు, వివిధ కాలనీల ప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆందోళన చేపట్టారు.మోడల్ మార్కెట్ భవనాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలని, అందులో ఎంఎంసీ వార్డు కార్యాలయం ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలు ఒకే చోట అందుబాటులో ఉండేలా భవనాన్ని వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ.. ఎక్సైజ్ శాఖకు భవనాన్ని కేటాయించడాన్ని రద్దు చేసి ప్రజా ప్రయోజనాలకు వినియోగించే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. కౌకూర్ ప్రజల ఐక్యతే తమ బలమన్నారు.కార్యక్రమంలో టీ. వేణుగౌడ్, ఆసిఫుల్లాఖాన్, శివరాజ్, కృష్ణ, శ్రీకాంత్, చందు, బలవంత్, హరీష్, ఆరిఫ్‌ఖాన్, జలీల్, సాదిక్, పుష్ప, మంజుల, సంధ్య, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయిలో త్రివేణి విద్యార్థిత్రయం ప్రతిభ

**- వ్యాసం.. వాగ్దాటి.. విజయం**




**ఖమ్మం, ఆగస్టు 30, నేటి శుభోదయ :** జిల్లా స్థాయి వ్యాస రచన, వక్తృత్వ పోటీల్లో త్రివేణి పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. స్టూడెంట్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ ఐఓ) ఖమ్మం శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్ఐఓ కార్యాలయంలో నిర్వహించిన పోటీల్లో త్రివేణి విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వక్తృత్వ పోటీలో డి. హరి చరణ్ ద్వితీయ స్థానం సాధించి రూ.1,500 నగదు బహుమతి అందుకున్నారు. వ్యాస రచన పోటీలో సోనాక్షి తృతీయ స్థానంలో నిలిచి రూ.1,000 నగదు బహుమతి పొందారు. మరో విద్యార్థిని సారా వక్తృత్వ పోటీలో ప్రతిభ కనబరిచి కన్సోలేషన్ బహుమతి అందుకున్నారు.విద్యార్థుల విజయంపై పాఠశాల డైరెక్టర్ డా. గొల్లపూడి వీరేంద్ర చౌదరి హర్షం వ్యక్తం చేశారు. చదువుతో పాటు సృజనాత్మక, భాషా నైపుణ్యాలను పెంపొందించుకునేలా విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ఇటువంటి విజయాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయని పేర్కొన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గర్వకారణమన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.విజేతలను సి. ఆర్. ఓ కాట్రగడ్డ మురళి కృష్ణ,వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సీఆర్వో కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇన్‌చార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇన్‌చార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

# వర్గ పోరాట దృక్పథంతోనే కుల నిర్మూలన

**- మతోన్మాద పాలకుల వల్ల దేశంలో పెరుగుతున్న అసమానతలు: కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు**




**వికారాబాద్ ఆగస్టు 30, నేటి శుభోదయ :** వికారాబాద్: ప్రపంచంలో ఎక్కడా లేని కుల వ్యవస్థను నిర్మూలించడానికి వర్గ పోరాట దృక్పథమే ఏకైక మార్గమని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ. స్కైలాబ్ బాబు అన్నారు. కుల సమస్యను కేవలం దళితుల సమస్యగా కాకుండా దేశ సమస్యగా చూడాలని, అన్ని కులాల్లోని పీడిత వర్గాలు ఐక్యంగా ఉద్యమించినప్పుడే సామాజిక మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న కేవీపీఎస్ జిల్లా స్థాయి సామాజిక ఉద్యమ శిక్షణా తరగతుల్లో 'కులం–వర్గం' అంశంపై ఆయన బోధించారు. ఈ కార్యక్రమానికి కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రిన్సిపాల్‌గా వ్యవహరించారు.ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కుల వ్యవస్థ కారణంగా వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న అణిచివేత, వివక్ష, అంటరానితనాన్ని అంతం చేయాలంటే అన్ని కులాల్లోని పీడిత వర్గాలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ఒక కులాన్ని మరో కులంతో ఘర్షణకు దింపడం వల్ల పీడిత వర్గాల ఐక్యత దెబ్బ తింటుందని, సమాజంలో ఉన్న అన్ని రకాల అసమానతలను తొలగించేందుకు వర్గ పోరాట దృక్పథంతో ఉద్యమాలు నిర్మించాల్సి ఉంటుందని తెలిపారు.భూమి, విద్య, ఉపాధి వంటి రంగాల్లో మెజారిటీ ప్రజలుగా ఉన్న శూద్రులు, దళితులు ఇప్పటికీ అనేక అవకాశాలకు దూరంగా ఉన్నారని అన్నారు. అట్టడుగు వర్గాలపై జరుగుతున్న వివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా సంఘ్ పరివార్ సంస్థలు ఏ మేరకు పోరాడుతున్నాయని ప్రశ్నించారు. దళితులను ఆలయాల్లోకి అనుమతించకపోవడం, వివిధ రూపాల్లో కుల వివక్ష కొనసాగుతున్నప్పటికీ దానికి వ్యతిరేకంగా సమర్థవంతమైన ఉద్యమాలు చేపట్టడం లేదని విమర్శించారు.బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని స్కైలాబ్ బాబు ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని నీరుగార్చేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఉపాధి హామీ చట్టాన్ని బలహీనపరిచే చర్యలతో పేదలకు నష్టం జరుగుతోందని అన్నారు. దేశంలో పెరుగుతున్న మత, కుల అసమానతలకు వ్యతిరేకంగా పేదలు ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు.విద్యార్థి, యువత ఉద్యమాలపై కూడా ఆయన ప్రస్తావిస్తూ ప్రజాస్వామ్య హక్కుల కోసం యువత సాగించిన పోరాటాలు స్ఫూర్తిదాయకమన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాను విద్యార్థి, యువత విజయంగా అభివర్ణించారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేసి, నీట్ పరీక్షను రాష్ట్రాల పరిధిలోకి తీసుకురావడంతో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించే వరకు ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు.కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు రాయల్ నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు ఆర్. మహిపాల్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో కులవివక్ష, అంటరానితనానికి వ్యతిరేకంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో అనేక సామాజిక ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. ఆ పోరాటాల ఫలితంగా దళితుల్లో చైతన్యం పెరిగిందని, ఆధిపత్య శక్తులను ఎదుర్కొనే ధైర్యం వచ్చిందన్నారు. జిల్లాలో ఇంకా కొనసాగుతున్న కులవివక్ష, అంటరానితనం, మతోన్మాదానికి వ్యతిరేకంగా మరింత బలమైన సామాజిక ఉద్యమాలను నిర్మిస్తామని తెలిపారు.కార్యక్రమంలో లీగల్ అడ్వైజర్ వెంకటయ్య, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్, ఆంజనేయులు, మాణిక్యం, మంజునాథ్, కమల్, లక్ష్మి , వెంకటయ్య, శ్రీనివాస్, లక్ష్మయ్య, ప్రశాంత్, అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నంబావి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు శరత్ రెడ్డి కి ఘన సన్మానం

- **మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం**



**వనపర్తి, ఆగస్టు 30, నేటి శుభోదయ :** వనపర్తి జిల్లా ప్రతినిధి సామాజిక తెలంగాణచిన్నంబావి మండల సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన వెలగొండ గ్రామ సర్పంచ్ శరత్ రెడ్డి ని చిన్నంబావి మండల మాజీ జడ్పీటీసీ కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని గ్రామాల అభివృద్ధికి సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతన సర్పంచుల సంఘం అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపారు.సర్పంచుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ చిన్నారెడ్డి చేతుల మీదగా ఘన సన్మానంతో వెల్లివిరిసిన నాయకులు, కార్యకర్తల అభిమానం.

## మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 48వ పుట్టినరోజు వేడుకలు

- **వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు**
- **ఉమ్మడి మండలాల ఇన్చార్జి గోవిందు శ్రీధర్ రెడ్డి**
- **మాజీ ఎంపీపీ సోమేశ్వరమ్మ మధుసూదన్ రెడ్డి**
- **మాజీ జెడ్పిటిసి కేసిరెడ్డి వెంకటరమణమ్మ, చిన్నారెడ్డి**



**వనపర్తి, ఆగస్టు 30, నేటి శుభోదయ :** చిన్నంబావి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి 48వ పుట్టినరోజు వేడుకలకు ఘనంగా నిర్వహణకు ఏర్పాట్లు. చిన్నంబావి మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ప్రారంభం కానున్నాయి. మొదట ఈ కార్యక్రమం వివిధ గ్రామాల నుంచి వచ్చిన కార్యకర్తల్లో చే న్నంబావి మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించబడును. అనంతరం కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్ చేసే కార్యక్రమం ప్రారంభించబడును. ఈ కార్యక్రమానికి కొల్లాపూర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు మాజీ తాజా ప్రజా ప్రతినిధులు, ప్రజలతో పాటు చిన్నంబావి మండల సీనియర్ నాయకులు, తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అభిమానులు, శ్రేయోభిలాషులు, నియోజకవర్గ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

## విఫల పాలనపై బీఆర్ఎస్ నిరసనలను విజయవంతం చేయాలి

- **బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పిలుపు**



**ఖమ్మం, ఆగస్టు 30, నేటి శుభోదయ :** బీఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల తరఫున ప్రశ్నిస్తూ ఉద్యమిస్తుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 10వ తేదీ వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పువ్వాడ వెల్లడించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1,000 రోజులు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో, పరిపాలనలో పూర్తిగా విఫలమైందని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజలను చైతన్యపరిచేందుకు బీఆర్ఎస్ పార్టీ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తుందని అన్నారు.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపునిచ్చారు.

Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620

## బీరప్ప స్వామి,సతీసమేత కామారతి దేవి విగ్రహాల ప్రాణప్రతిష్ట:హైదరాబాద్

- **పాలమూరు కురువ సంఘం జంటనగరాల అధ్యక్షులు ఎస్ వెంకటేశ్**

**నారాయణపేట,ఆగస్టు 30, నేటి శుభోదయ :** నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ బీరప్ప స్వామి ఆలయంలో ఆదివారం బీరప్ప స్వామి,సతీసమేత కామారతి దేవి విగ్రహాల ప్రాణప్రతిష్టతో పాటు ధ్వజస్తంభ (గజ స్తంభ) స్థాపన మహోత్సవం అత్యంత వైభవంగా,కనులపండువగా జరిగింది.ఈ సందర్భంగా నిర్వహించిన శ్రీ బీరప్ప స్వామి,కామారతి దేవుళ్ల కల్యాణ మహోత్సవం భక్తులను ఎంతగానో అలరించింది.ఈ కార్యక్రమానికి హైదరాబాద్–పాలమూరు కురువ సంఘం జంటనగరాల అధ్యక్షులు,రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి 3.5 కోట్ల వ్యయంతో నిర్మించిన ఆలయంలో ప్రతిష్టించిన స్వామివారి విగ్రహాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందించగా,కురుమ సంఘ నాయకులు,కులస్తులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ..ఎంతో భక్తిశ్రద్ధలతో సుందరంగా బీరప్ప స్వామి ఆలయాన్ని నిర్మించుకోవడం అభినందనీయం.కురుమ కులస్తులందరికీ విగ్రహ ప్రతిష్టాపన శుభాకాంక్షలు.పురాతన కాలం నుంచే బీరప్ప స్వామి పండుగకు ఎంతో విశిష్టత ఉంది.స్వామివారి ఆశీస్సులతో, మీ అందరి అభిమానంతో ఇక్కడికి రావడం ఆనందంగా ఉంది. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని ఆ కాటమరాజు,బీరప్ప స్వామిని వేడుకుంటున్నాను" అని పేర్కొన్నారు. హైద రాబాద్– పాల మూరు జిల్లా కురువ సంఘం వారు ఆలయానికి డోలు,తాళాలు బహుకరించారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్–పాలమూరు కురువ సంఘం వ్యవస్థాపకులు కొల్లంపల్లి శ్రీనివాస్,ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు మందారం కృష్ణ, స్థానిక నాయకులు జాత్రం శ్రీనివాస్ కుర్వ,అప్ప శ్రీను కుర్వ,పూజారి శ్రీను కుర్వ,కేవీ రాజు కుర్వ,రిషి కుర్వ, వన్నడే రమేష్ కూర్మ,ప్రొఫెసర్ గురునాథ్ కుర్వ,తెల్లప్ప కూర్మలతో పాటు భారీ సంఖ్యలో కురుమ కులస్తులు,భక్తులు పాల్గొన్నారు.ఆలయ పరిసరాలు,చుట్టుపక్కల ప్రాంతాలన్నీ మేళతాళాలు, శివసత్తుల పూనకాలు, భక్తజనుల జయజయధ్వనులతో మారుమోగాయి.





## రసవత్తరంగా మారనున్న పరిగి రాజకీయాలు.. బహుజన సమాజం అండతో ఊహించని వ్యక్తి బరిలోకి?

**వికారాబాద్ ఆగస్టు 30, నేటి శుభోదయ :** టికెట్ల కోసం నేతల పైరవీలు.. ప్రధాన పార్టీల్లో పోటీదారుల సంఖ్య పెరుగుతుండటంతో ఆసక్తికరంగా మారుతున్న పరిణామాలుపరిగి: రాబోయే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పరిగి నియోజకవర్గ రాజకీయాలు ఇప్పటి నుంచే రసవత్తరంగా మారుతున్నాయి. అధికార, ప్రతిపక్షాలతో పాటు ఇతర పార్టీల్లోనూ పరిగి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు పలువురు నేతలు ఆసక్తి చూపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇప్పటికే ఆయా పార్టీల్లో టికెట్ ఆశిస్తున్న నేతలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.ఒక ప్రధాన పార్టీలో ఎమ్మెల్యే టికెట్ కోసం నలుగురు నేతలు పోటీ పడుతున్నట్లు సమాచారం. మరో ప్రధాన పార్టీలో ఇద్దరు నేతలు టికెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇంకొక ప్రధాన పార్టీలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ పడుతున్నారనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. ఇదిలా ఉండగా, ఓ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి పరిగి నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తానంటూ ప్రకటించడం కూడా స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.అయితే అందరి అంచనాలను తలకిందులు చేసే విధంగా ఓ అనూహ్య వ్యక్తి బహుజన సమాజం అండతో పరిగి అసెంబ్లీ బరిలోకి దిగే అవకాశం ఉందనే ప్రచారం ప్రస్తుతం నియోజకవర్గంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆర్థికంగా, అంగబలంగా బలమైన వ్యక్తిగా చెప్పబడుతున్న సదరు వ్యక్తి బహుజన వర్గాల మద్దతుతో ఎన్నికల బరిలో నిలిస్తే పరిగి రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.ఇప్పటికే ఎమ్మెల్యే టికెట్ కోసం వివిధ పార్టీల్లో ఆశావహుల మధ్య పోటీ నెలకొనగా, కొత్తగా ఈ పరిణామం చోటుచేసుకుంటే ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపోటములపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉందనే చర్చ సాగుతోంది. ఇదే జరిగితే పరిగి నియోజకవర్గ ఎన్నికలు మరింత ఆసక్తికరంగా మారడంతో పాటు ఓటర్ల తీర్పు కీలకంగా మారనుంది.ఎమ్మెల్యే పదవిని దక్కించుకునేందుకు ఎంతైనా ఖర్చు చేసేందుకు సిద్ధమని కొందరు ఆశావహులు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నట్లు స్థానిక రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. అయితే చివరకు ఎవరు బరిలో ఉంటారు, ఏ పార్టీ నుంచి ఎవరు టికెట్ దక్కించుకుంటారు, ప్రజలు ఎవరికి మద్దతు ఇస్తారనేది మాత్రం ఎన్నికల సమయం వరకు ఉత్కంఠను రేపే అంశంగా మారనుంది. పరిగి ఓటర్లు ఎవరిని ఎమ్మెల్యేగా ఎన్నుకుంటారో కాలమే నిర్ణయించనుంది.




## తనపై ఆరోపణలు పూర్తిగా నిరాధారం: జేకే సాయికృష్ణగౌడ్

- **రాజకీయ ఎదుగుదలను ఓర్వలేకే బురదజల్లే ప్రయత్నం.. తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ నాయకుడు**

**నేరేడ్‌మెట్, ఆగస్టు 30, నేటి శుభోదయ :** తనపై ఓ మహిళ చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని బీఆర్ఎస్ నాయకుడు జేకే సాయికృష్ణగౌడ్ తీవ్రంగా ఖండించారు. ఎలాంటి ఆధారాలు లేకుండా తన ప్రతిష్ఠకు భంగం కలిగించేలా ఫిర్యాదు చేయడం సరికాదని పేర్కొన్నారు. రాజకీయంగా తాను ఎదుగుతున్న తీరును ఓర్వలేకనే తనపై అసత్య ఆరోపణలు చేస్తూ బురద జల్లే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా సాయి కృష్ణగౌడ్ మాట్లాడుతూ.. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, సమాజ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నానని తెలిపారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ బలోపేతానికి, స్థానిక ప్రజల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తున్నానని చెప్పారు. ప్రజల్లో తనకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేని కొందరు రాజకీయ కక్షతో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.తనకు సంబంధం లేని వ్యవహారంలో తన పేరును ప్రస్తావిస్తూ పోలీసులకు ఫిర్యాదు చేయడం వెనుక దురుద్దేశం ఉందని ఆయన పేర్కొన్నారు. “నాపై చేసిన ఆరోపణలకు ఎలాంటి ఆధారాలు లేవు. వాస్తవాలను పక్కనపెట్టి వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీసేలా బురదజల్లే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా” అని సాయికృష్ణగౌడ్ స్పష్టం చేశారు.ప్రజా జీవితంలో ఉన్న వ్యక్తులపై ఆరోపణలు చేసేటప్పుడు వాస్తవాలను నిర్ధారించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. రాజకీయంగా తనను ఎదుర్కోలేకనే ఇలాంటి ఆరోపణలకు పాల్పడుతున్నారని, ఎన్ని అవరోధాలు ఎదురైనా ప్రజా సేవలో వెనుకడుగు వేసేది లేదని సాయి కృష్ణగౌడ్ పేర్కొన్నారు. పార్టీ బలోపేతం, ప్రజా సంక్షేమం కోసం తన కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు..



## క్రీడలతో ఆరోగ్యకర సమాజం

### - కీసరలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా సైక్లింగ్ పోటీలు





**మేడ్చల్ మల్కాజ్గిరి, ఆగస్టు 30, నేటి శుభోదయ :** క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు యువతలో క్రమశిక్షణ, పట్టుదల పెంపొందుతాయని జిల్లా యువజన, క్రీడల అధికారి వై. దామోదర్‌రెడ్డి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం కీసర ఔటర్ రింగ్ రోడ్డు సర్వీస్ రోడ్డు నుంచి యాదగిరిపల్లి ఎక్స్ రోడ్డు వరకు సైక్లింగ్ పోటీలు నిర్వహించారు.తెలంగాణ ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆదేశాల మేరకు మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని మూడు రోజులుగా నిర్వహిస్తున్న జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ పోటీలు చేపట్టారు. కార్యక్రమానికి కీసరగుట్ట ఆలయ చైర్మన్ కుమారుడు అభిలాష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సైక్లింగ్ కోచ్ కృష్ణ, మేడ్చల్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పాల్‌రాస్, కోశాధికారి జి.నరేష్, ఉపాధ్యక్షుడు సీహెచ్. సాయికృష్ణ, ఎం.రత్నాకర్, కేపీ విజయ్‌కుమార్, భాగ్యరాణి, సంతోష్‌తో పాటు సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్ష కేంద్రాల్లో అదనపు కలెక్టర్ తనిఖీ



**మేడ్చల్ మల్కాజ్గిరి, ఆగస్టు 30, నేటి శుభోదయ :** మేడ్చల్– మల్కాజగిరి జిల్లాలో ఆదివారం నిర్వహించిన నీట్ పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పరిశీలించారు. ఉప్పల్, మేడిపల్లి మండలాల పరిధిలోని నాగోల్‌లోని సీఐఓఎస్ డిజిటల్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిర్జాదిగూడలోని సూర్య టెక్నాలజీ, మేడిపల్లి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు.పరీక్షా కేంద్రాల్లోని వివిధ విభాగాలను పరిశీలించిన అదనపు కలెక్టర్.. పరీక్ష నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, సాంకేతిక సమస్యలు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో మేడిపల్లి తహసీల్దార్, సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ఆశీస్సులు ఉండాలి:నెక్నంపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్.



**రాజేంద్ర నగర్,ఆగస్టు 30, నేటి శుభోదయ :** ప్రతి ఒక్కరిపై గ్రామ దేవతల ఆశీస్సులు ఉండాలని మణికొండ నేక్నంపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జితేందర్ ఆకాంక్షించారు.ఆదివారం నార్సింగి సర్కిల్ మణికొండ నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ తుల్జా భవాని అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భక్తులు దైవ భక్తితో ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవాలని ఆకాంక్షించారు.ఆధ్యాత్మిక మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కిరణ్ కుమార్,మల్లేష్,ప్రవీణ్ కుమార్,మహేష్ రెడ్డి,శ్రీనివాస్, రాము తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధలతో బోనం సమర్పణ

- కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన గన్నోజు శ్రీనివాసాచారి దంపతులు



**వరంగల్, ఆగస్టు30, నేటి శుభోదయ :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ బొల్లికుంటలో గన్నోజు రాజలింగం జ్ఞాపకార్థం నిర్మించిన పోచమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ నిర్మాణ దాత, గన్నోజు రాజలింగం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు గన్నోజు శ్రీనివాసాచారి కుటుంబ సమేతంగా పోచమ్మ తల్లికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో గ్రామస్తుల ఆచారం ప్రకారం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, గన్నోజు రాజలింగం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గన్నోజు శ్రీనివాసాచారి దంపతులు మాట్లాడుతూ.. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా పోచమ్మ తల్లి ఆశీస్సులు అందించాలని కోరుకున్నారు. అలాగే వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగా పండి రైతాంగం సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు..

## గిరిజన సంప్రదాయాలను ప్రభుత్వాలు కొనసాగించాలి

- భీక్య తండలో ఘనంగా తీజ్ వేడుకలు
- పాల్గొన్న మాజీ ప్రధాన కార్యదర్శి, గిరిజన నాయకుడు అజ్మీర వీరన్న





**ఖమ్మం, ఆగష్టు 30, నేటి శుభోదయ :** గిరిజన సంప్రదాయాలను గ్రామాల్లో ప్రభుత్వాలు కొనసాగించాలని గిరిజన నాయకుడు,మాజీ మండల ప్రధాన కార్యదర్శి అజ్మీరా వీరన్న తెలిపారు ఆదివారం మండల పరిధిలోని భీక్య తండ గ్రామంలో ఘనంగా తీజ్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు చివరి రోజు గ్రామంలో అంగరంగ వైభవంగా తీజ్ కార్యక్రమంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన గిరిజన సంప్రదాయాలను గ్రామాలలో ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఎక్కువ శాతం గిరిజన ఓట్లతో గెలుస్తున్న పాలకులు గిరిజన పట్ల వివక్ష చూపిస్తున్నారని పేర్కొన్నారు. తొమ్మిది రోజులపాటు గ్రామంలో గిరిజన యువతులు ఈ సాంప్రదాయాన్ని కొనసాగించడం ఎంతో హర్షించదగ్గ విషయమని అన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## : ఏసిఎఫ్ అధ్యక్షుడు పి వినయ రెడ్డి.

**రాజేంద్ర నగర్, ఆగస్టు30, నేటి శుభోదయ :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని బండ్లగూడ జాగిర్ ఆల్ కాలనీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు పి వినయ రెడ్డి తెలిపారు.ఆదివారం రాజేంద్రనగర్ సర్కిల్ బండ్లగూడ జాగిర్ పరిధిలోని కిస్మత్పూర్ రోడ్డులో పరిధిలో వీరభద్రస్ గీత న్యూరాలజీ అండ్ కిడ్నీ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గీత న్యూరాలజి(నరాల) కిడ్నీ సంబంధిత వ్యాధులకు ఒకే చోట అత్యుత్తమ సేవలు అందుబాటులోకి రావడం స్థానిక ప్రజలకు ఎంతో ఊరట కలిగిస్తుందన్నారు.నిపుణులైన వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్యమైన చికిత్స అందించాలని వైద్యులను కోరారు.అనంతరం ఆల్ కాలనీస్ ఫెడరేషన్ బృందం తరపున న్యూరాలజిస్ట్ డాక్టర్ జ్ఞాన గీత,యూరాలలిస్ట్ డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి లతోపాటు వారి



కుటుంబ సభ్యులు అభినందించారు.అనంతరం వైద్యులు ఏ సి ఎఫ్ ప్రతినిధులను ఘనంగా సన్మానించారు.సమీప పరిసర ప్రాంతాల ప్రజలకు రోగి ప్రథమం అనే లక్ష్యంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మెరుగైన వైద్య సేవలు అందిస్తామని ఆసుపత్రి నిర్వాహకులు తెలిపారు.న్యూరాలజీ, యురాలాజీ,కిడ్నీ,మూత్ర సంబంధిత ఆధునిక చికిత్సలు అత్యవసర వైద్య సేవలు అందిస్తున్నట్లు వైద్యులు



తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్ కాలనీస్ ఫెడరేషన్ వైస్ ప్రెసిడెంట్ నదీమ్,జనరల్ సెక్రెటరీ నరేందర్ బాబు,ఎగ్జిక్యూటివ్ సభ్యులు రాధాకృష్ణ,వినయ్ పద్మనాభం,శశి రెడ్డి,ప్రణీత్ రెడ్డి,దినేష్ రెడ్డి,కిషోర్,హేమ శేఖర్,డాక్టర్లు కుటుంబ సభ్యులు నీలా రెడ్డి,చంద్రారెడ్డి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కారుమంచి శ్రీనివాస్ సేవలు సమాజానికి ఎంత విలువైనవి

## : ఏలూరి శ్రీనివాసరావు

**ఖమ్మం, ఆగష్టు 30, నేటి శుభోదయ :** ఖమ్మం కలెక్టరేట్ ఐడిఓసి కార్యాలయ సముదాయంలో ఆదివారం ఘనంగా కారుమంచి శ్రీనివాస్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఐ డి ఓ సి కలెక్టరేట్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తంబూరి సునీల్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ ఐఎఎస్, టి.జి.ఓ రాష్ట్ర అధ్యక్షులు, టీజీఈ జెఎసి సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమ విశిష్ట అతిథిగా అడిషనల్ కలెక్టర్ ఫర్ రెవిన్యూ శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ రెవెన్యూ డిపార్ట్మెంట్లో వివిధ హోదాలలో పనిచేస్తూ మూడు దశాబ్దాల సర్వీసెస్ ని పూర్తి చేసుకున్నారని పనిచేసిన ప్రతి దగ్గర ప్రజల మన్నలను పొందుతూ అత్యంత సౌమ్యంతో వివాదరహితుడిగా అనేక అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలకు సేవ చేసే అవకాశం లభించినందుకు తమ ఉద్యోగ విరమణ అత్యంత సంతృప్తితో పొందుతున్నారని వివరించారు. నేలకొండపల్లి మండలం ముజ్జిగూడెం గ్రామానికి చెందిన శ్రీనివాస రావు తాసిల్దార్ గా పని చేస్తూ అనేకమంది కలెక్టర్ల ప్రశంసలు పొందారని వివరించారు వారి సున్నితమైన తత్వాన్ని సమస్య పరిష్కార తత్వాన్ని గ్రహించి కలెక్టరేట్లో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇచ్చిన బాధ్యతలను ఎంతో చాకచక్యంగా నిర్వహించారని వివరించారు ఉద్యోగులకు, అధికారులకు, ఉద్యోగ సంఘ నాయకులకు, సామాన్య ప్రజానీకానికి నిత్యం అందుబాటులో ఉంటూ కలెక్టరేట్ పరిపాలన నిర్వహణను నిర్వహించారని తెలియజేశారు వారి ఉద్యోగ విరమణ



అనంతరం భావి జీవితం ఆనందంగా ఆరోగ్యంగా కుటుంబ సభ్యులతో గడపాలని వారి సేవలను అవసరమైన మేరకు వివిధ సందర్భాలలో అంది ఇవ్వాలని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొంగర వెంకటేశ్వరరావు, కార్యదర్శి మోదుగు వేలాద్రి, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు టీజీవో ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండపల్లి శేషు ప్రసాద్, తహసిల్దార్లు సైదులు కృష్ణ ప్రసాద్ దొడ్డ పుల్లయ్య రాంబాబు ప్రసాద్టీఎన్జీవో జిల్లా ట్రెజరర్ వెంకన్న తెలంగాణ నాలుగో తరగతి జిల్లా అధ్యక్షులు బిక్కు నాయక్ కార్యదర్శి కాంపాటి రమణ జి పి ఓ రాష్ట్ర సంఘ బాధ్యులు షేక్ నాగుల్ మీరా జిల్లా అధ్యక్షులు మన్నె గురుమూర్తి రిటైర్డ్ రెవెన్యూ సిబ్బంది, రెవెన్యూ సంఘ నాయకులు , ఐ డి ఓ సి కార్యాలయ సిబ్బంది, గెజిటెడ్ అధికారులు ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ఘన సన్మానం తో సత్కరించారు.

# మంథని ఆర్టీసీ నిర్లక్ష్యం.. ప్రయాణికుల నరకయాతన!

- ఎక్స్ప్రెస్ల పేరిట నడిరోడ్డుపై దింపేస్తే సహించేది లేదు!
- అధిక ఛార్జీల దోపిడీ ఆపాలి - బస్సులు పెంచాలి..

**మంథని, ఆగష్టు 30, నేటి శుభోదయ :** మంథని బస్సు డిపో పరిధిలో సరైన సమయంలో బస్సులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మహాలక్ష్మి పథకం అమలులోకి వచ్చిన తర్వాత మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగినప్పటికీ, దానికి అనుగుణంగా మంథని డిపోలో బస్సుల సంఖ్యను పెంచకపోవడంపై సర్వత్రా అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఫలితంగా బస్సుల కోసం గంటల తరబడి బస్టాండ్లోనే వేచి చూడాల్సి వస్తోందని వృద్ధులు, విద్యార్థులు, సాధారణ ప్రయాణికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మంథని నుండి కరీంనగర్, గోదావరిఖని, పెద్దపల్లి, భూపాలపల్లి రూట్లలో తీవ్ర రద్దీ ఉంటుందని, ప్రయాణికుల అవసరాల దృష్ట్యా ప్రతి పావు




గంటకు ఒక ఆర్డినరీ బస్సును అందుబాటులో ఉంచాలనీ కోరుతున్నారు. అంతే కాకుండా, ఆర్డినరీ బస్సులను ఎక్స్ప్రెస్లుగా మార్చి అధిక ఛార్జీలు వసూలు చేయడమే కాకుండా, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఎక్కిన సామాన్యులను, మహిళలను, వృద్ధులను నిర్దాక్షిణ్యంగా మార్గం మధ్యలోనే దింపేసే పద్ధతిని వెంటనే మానుకోవాలని స్పష్టం చేస్తున్నారు. రాబోయే పండుగలు, ఆదివారాలు మరియు సోమవారాల వంటి తీవ్ర రద్దీ ఉండే రోజుల్లో ముందస్తుగా ప్రత్యేక సర్వీసులను నడపాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి మంథని డిపోలో బస్సుల సంఖ్యను పెంచి ప్రయాణికుల కష్టాలను తీర్చాలని, లేని పక్షంలో బస్టాండ్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రయాణికులు హెచ్చరిస్తున్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన నీట్-పీజీ 2026 పరీక్ష

## : అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఖమ్మం, ఆగస్టు 30, నేటి శుభోదయ :** ఖమ్మం జిల్లాలో నీట్–పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా, సజావుగా ముగిసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాల్లో నీట్ పరీక్షా నిర్వహణకు రెండు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పరీక్ష ప్రక్రియ పూర్తి పారదర్శకతతో జరిగినట్లు తెలిపారు.జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలకు 668 విద్యార్థులను కేటాయించగా, 642 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా, 26 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, అధికారులు వున్నారు.



# బోనకల్‌లో ఘనంగా ముత్యాలమ్మ శ్రావణమాసం ఉత్సవాలు





**బోనకల్, ఆగస్టు30, నేటి శుభోదయ :**
బోనకల్ గ్రామంలో గ్రామదేవత శ్రీ ముత్యాలమ్మ అమ్మవారికి శ్రావణమాసం ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, పుష్పమాలలు, నూతన వస్త్రాలతో అమ్మవారిని అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ఉత్సవ కార్యక్రమాల్లో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.శ్రావణమాసంలో గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని, గ్రామ ప్రజల ఐక్యత, శాంతి, సౌభాగ్యాలు మరింత వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఉత్సవాల్లో గ్రామస్తులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.

# 20 ఏళ్ల తర్వాత ఒక్కచోట..

## జ్ఞాపకాల సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కేశంపేట, ఆగస్టు30, నేటి శుభోదయ :**
కేశంపేట మండల పరిధిలోని కాకునూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2003–04 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై కలుసుకున్న పూర్వ విద్యార్థులు చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఆనందంగా గడిపారు.ఈ సందర్భంగా అప్పట్లో కలిసి చదువుకున్న మిత్రులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. పాఠశాల రోజుల్లో జరిగిన సంఘటనలు, ఉపాధ్యాయుల బోధనలు, స్నేహితులతో కలిసి గడిపిన మధుర క్షణాలను గుర్తుచేసుకున్నారు. నాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ పాత స్నేహితులతో సరదాగా ముచ్చటించారు. ఏళ్ల తర్వాత కలుసుకున్నప్పటికీ తమ మధ్య స్నేహబంధం ఏమాత్రం తగ్గలేదని పలువురు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి ఎదగడానికి పాఠశాల, ఉపాధ్యాయులు అందించిన మార్గదర్శకత్వం ఎంతో దోహదపడిందని గుర్తుచేసుకున్నారు. పాఠశాలతో తమకున్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు పరస్పరం తమ కుటుంబ, ఉద్యోగ, వ్యాపార విషయాలను



తెలుసుకుని సంతోషాన్ని పంచుకున్నారు.భవిష్యత్‌లోనూ ప్రతి సంవత్సరం ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. పూర్వ విద్యార్థుల కలయికతో కాకునూరు జెడ్పీహెచ్ఎస్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సమ్మేళనం అందరి మనసుల్లో మధురమైన జ్ఞాపకంగా నిలిచింది.

# నూతన వ్యవసాయ సాంకేతికతలపై రైతులతో క్షేత్ర పరిశీలన

- **ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు**

**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 30, నేటి శుభోదయ :**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవి ద్యాలయం కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీసైన్స్ విద్యార్థులు రావేపులో భాగంగా ఆరుట్ల గ్రామంలో రై తులు అవలంబిస్తున్న నూతన వ్యవసాయ సాంకేతికతలను తెలుసుకునేందుకు క్షేత్ర పరిశీ ల న నిర్వహించారు ఈకార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గ్రామంలోని వివిధ వ్యవసాయ క్షేత్రా లను సందర్శించి రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడారు రైతులు సంప్రదాయ పద్ధతులతో పాటు ఆ ధునిక సాంకేతికతలను ఎలా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు ముఖ్యంగా డ్రిప్ ఇరిగేషన్ స్ప్రింక్లర్ సాగు యంత్రాల వినియోగం ఆధునిక పద్ధతులు వంటి అంశాలపై విద్యార్థులు సమా చారం సేకరించారునీటి కొరతను అధిగమించేందుకు కొంతమంది రైతులు డ్రిప్ మరియు స్ప్రిం క్లర్ నీటిపారుదల పద్ధతులను ఉపయోగిస్తున్నట్లు విద్యార్థులు గుర్తించారు అలాగే వ్యవసాయ పనుల్లో శ్రమను తగ్గించేందుకు ట్రాక్టర్లు పవర్ వీడర్లు స్ప్రేయర్లు మరియు ఇతర వ్యవసాయ యంత్రాలను వినియోగిస్తున్నట్లు రైతులు వివరించారు విద్యార్థులు రైతులతో చర్చిస్తూ నూతన సాంకేతికతల వల్ల నీటి ఆదాసమయ ఆదా శ్రమ తగ్గింపు ఉత్పత్తి పెరుగుదల మరియు వ్యవ సాయవ్యయాల నియంత్రణ వంటి ప్రయోజనాలులభిస్తున్నాయని తెలుసుకున్నారు అదే సమ యంలో అధిక పెట్టుబడి సాంకేతిక పరిజ్ఞానం లోపం యంత్రాల లభ్యత వంటి సమస్యలనుకూ డా రైతులు విద్యార్థులతో పంచుకున్నారుఈ క్షేత్ర సందర్శన ద్వారా విద్యార్థులు గ్రామీణ ప్రాం తాల్లో వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులను ప్రత్యక్షంగా తెలుసుకోవడంతో



పాటు రైతుల అవసరాలు సమస్యలు మరియునూతన సాంకేతికతలపై వారి అవగాహనను అర్థం చేసుకు న్నారు రావేపు కార్యక్రమం ద్వారా విద్యార్థులకు పుస్తక జ్ఞానంతో పాటు క్షేత్రస్థాయి అనుభవం లభిస్తుందని కార్యక్రమ నిర్వాహకులు తెలిపారుఈ కార్యక్రమం కాలేజ్ ఆఫ్ కమ్యూనిటీ సైన్స్ అధ్యాపకుల మార్గదర్శకత్వంలో నిర్వహించబడిందిగ్రామ రైతులు విద్యార్థులతో తమ అనుభ వాలను పంచుకుని వ్యవసాయంలో ఆధునిక సాంకేతికతల ప్రాముఖ్యతను వివరించారు.

# రంగారెడ్డి జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ,ఐ.సి.డి.య.స్ ప్రాజెక్ట్ లో అంగన్వాడీ టీచర్ పోస్టులు భర్తీకి ప్రకటన.

**రాజేంద్రనగర్, ఆగస్టు30, నేటి శుభోదయ :** రాజేంద్రనగర్ మండలం పరిధిలోని పాత శివరాంపల్లి,హైదర్గూడా,భూపాల్ నగర్,గండిపేట మండలంలోని హైదర్ షా కోట్,1 బండ్లగూడ,పిఎన్టి కాలనీలో ఖాళీగా ఉన్న (5) అంగన్వాడీ టీచర్ పోస్టులు భర్తీ చేయుటకు మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి.ఖాళీలా వివరాలు..అర్హులు,నియమ నిబంధనల కొరకు అభ్యర్థులు https://wdcw.tg.nic.in వెబ్సైట్ ను సందర్శించి పొందగలరు.దరఖాస్తులు ఆన్లైన్ విధానంలో https://wdcw.tg.nic.in వెబ్ సైట్ ద్వారా మాత్రమే సమర్పించవలెను.దరఖాస్తుల ప్రారంభ తేది 31/08/2026 నుండి చివరి తేదీ 10/9/2026 సాయంత్రం 5.00 గంటలకు వరకు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

# గీత కార్మికుడు మద్దెల అంజయ్య దశదిన కర్మ

- **శ్రీ మహాలక్ష్మి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజు గౌడ్**
- **ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహాగౌడ్**
- **వైయస్సార్ మాధ గోని జంగయ్యగౌడ్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 30, నేటి శుభోదయ :** మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కీర్తిశేషులు గీతా కార్మికుడు మద్దెల అంజయ్యగౌడ్ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొని అంజయ్యగౌడ్ చిత్రపటా నికి పూలమాలవేసి నివాళులర్పించిన శ్రీమహాలక్షి సిండికేట్ గ్రూప్ అధ్యక్షుడు అంతటి రాజు గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు చెరుకు నరసింహాగౌడ్ వైయస్సార్ మాధగోని జంగయ్యగౌడ్ అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్య క్రమంలో దూసరి రాజు గౌడ్ పకీర ప్రభాకర్ గౌడ్ కొత్తపల్లి రవి గౌడ్ అంజయ్యగౌడ్ కుటుంబ సభ్య లు తదితరులు పాల్గొన్నారు.

# బోనకల్‌లో ఘనంగా సేవాలాల్ మహారాజ్ కులదైవం ఉత్సవాలు



**బోనకల్, ఆగస్టు 30, నేటి శుభోదయ :** బోనకల్ గ్రామంలోని గిరిజన బంజారా సమాజం ఆధ్వర్యంలో కులదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమాల్లో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోత్ జ్యోతి కొండ పాల్గొని సేవాలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సేవాలాల్ మహారాజ్ బంజారా సమాజానికి ఆధ్యాత్మిక మార్గదర్శకుడిగా నిలిచారని, సత్యం, ధర్మం, సేవ, ఐక్యత, మానవతా విలువలను సమాజానికి చాటిచెప్పారని అన్నారు. ఆయన బోధనలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని, ప్రతి ఒక్కరూ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.సేవాలాల్ మహారాజ్ చూపిన సత్యం, ధర్మం, ఐక్యత మార్గంలో నడుస్తూ సమాజంలో పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందించుకోవాలని వారు ఆకాంక్షించారు. గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని సేవాలాల్ మహారాజ్‌ను ప్రార్థించినట్లు తెలిపారు.కార్యక్రమంలో గిరిజన పెద్దలు, మహిళలు, యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సేవాలాల్ మహారాజ్ నామస్మరణతో గిరిజన కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్‌లో ఉత్సాహ భరితంగా పాల్గొన్న తెలంగాణ పోలీస్ అకాడమీ ట్రైనీ అధికారులు.

- ఫిట్‌నెస్,క్రమశిక్షణ,శారీరక దారుఢ్యానికి ప్రతీకగా 260 మంది ట్రైనీ అధికారులు











**రాజేంద్రనగర్,ఆగస్టు 30, నేటి శుభోదయ :** హైదరాబాద్ నగరంలో నెక్లెస్ రోడ్ నుండి గచ్చిబౌలి జిఎంసి బాలయోగి స్టేడియం వరకు నిర్వహించిన 15వ ఎన్ఎండీసీ హైదరాబాద్ మారథాన్–2026లో తెలంగాణ పోలీస్ అకాడమీకి చెందిన ట్రైనీ అధికారులు ఉత్సాహభరితంగా పాల్గొని ఫిట్‌నెస్,క్రమశిక్షణ,పట్టుదల,టీమ్ స్పిరిట్‌ను చాటిచెప్పారు.దేశవ్యాప్తంగా నిర్వహించే ప్రముఖ రన్నింగ్ ఈవెంట్లలో ఒకటైన ఈ మారథాన్‌లో 30,000 మందికి పైగా పాల్గొని నగరాన్ని క్రీడా స్ఫూర్తితో నింపారు.260 మంది ట్రైనీ అధికారుల భాగస్వామ్యం తెలంగాణ పోలీస్ అకాడమీలో శిక్షణ పొందుతున్న 112 మంది ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ తో పాటు 148 మంది ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్,ప్రొహిబిషన్ సబ్–ఇన్‌స్పెక్టర్లు కలిపి మొత్తం 260 మంది ట్రైనీ అధికారులు హాఫ్ మారథాన్,10కె రన్‌లలో పాల్గొన్నారు.శారీరక దారుఢ్యం పోలీసు అధికారుల వృత్తిపరమైన సామర్థ్యంలో కీలక భాగమని చాటుతూ..ట్రైనీ అధికారులు అత్యంత ఉత్సాహంతో పరుగులో పాల్గొన్నారు.వయస్సు,వృత్తి,ప్రాంతాలకు అతీతంగా వివిధ వర్గాల ప్రజలతో కలిసి పరుగెత్తడం వారికి కొత్త ఉత్సాహాన్ని,స్ఫూర్తిని అందించింది.డైరెక్టర్ అభిలాషా బిష్ట్,ఐపీఎస్ మార్గదర్శకత్వంలో తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్ట్,ఐపీఎస్ మార్గదర్శకత్వంలో ట్రైనీ అధికారులను ఈ ప్రతిష్ఠాత్మక క్రీడా కార్యక్రమంలో భాగస్వాములను చేశారు.శిక్షణలో ఇండోర్ అంశాలతో పాటు ఔట్‌డోర్ శిక్షణ,శారీరక దారుఢ్యం,క్రమశిక్షణకు అకాడమీ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది.ఔట్‌డోర్ విభాగం సమన్వయం మారథాన్‌లో ట్రైనీ అధికారుల భాగస్వామ్యాన్ని విజయవంతం చేయడంలో అకాడమీ ఔట్‌డోర్ విభాగం కీలక పాత్ర పోషించింది.అసిస్టెంట్ డైరెక్టర్ యార్లగడ్డ రాంబాబు ఆధ్వర్యంలో డి ఎస్ పి లు బి.కృష్ణ,తిరుపతి,జగదీష్,లైజనింగ్ ఆఫీసర్ ల సమన్వయంతో,ఔట్‌డోర్ రిజర్వ్ ఇన్స్పెక్టర్లు చైతన్య,ఫణి,అబ్దుల్,నహైర్,ప్రవీణ్ లు ట్రైనీల సహకారంతో పాల్గొనే అధికారులకు అవసరమైన మార్గదర్శకత్వం,సమన్వయం కల్పించారు.క్రమశిక్షణతో కూడిన ఉత్సాహం మారథాన్ మార్గంలో ఏర్పాటు చేసిన హైడ్రేషన్ పాయింట్లు,పాల్గొనేవారికి అందించిన సహాయ సహకారాలు,ట్రాఫిక్ మేనేజ్‌మెంట్,ఇతర ఏర్పాట్లు అత్యంత సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి.కార్యక్రమం మొత్తం సమన్వయం,ప్రణాళిక,వృత్తిపరమైన నిర్వహణకు ప్రతీకగా నిలిచింది.వివిధ వయస్సులు,వృత్తులు,సామాజిక నేపథ్యాలకు చెందిన వేలాది మంది ఒకే లక్ష్యంతో పరుగెత్తడం ద్వారా 'ఫిట్నెస్ ఫర్ ఆల్ యూనిటీ త్రూ స్పోర్ట్స్" అనే సందేశాన్ని మారథాన్ ప్రతిబింబించింది.తెలంగాణ పోలీస్ అకాడమీ ట్రైనీ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ద్వారా "పిట్ పోలీస్–పిట్ సొసైటీ" అనే భావనకు మరింత బలం చేకూర్చారు.పోలీసు అధికారుల శారీరక దారుఢ్యం,మానసిక స్థైర్యం,టీమ్ వర్క్,ప్రజలతో అనుసంధానం పెంపొందించడంలో ఇటువంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అకాడమీ అధికారులు పేర్కొన్నారు.

# గంగాభవాని అమ్మవారి సన్నిధిలో ఘనంగా గంగమ్మ బోనాల పండుగ





**ఖమ్మం, ఆగష్టు 30, నేటి శుభోదయ :** గంగపుత్ర సంఘం, జూబ్లీ పుర, సారధి నగర్ వారి ఆధ్వర్యంలో గంగమ్మ బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కొనసాగుతున్న ఆనవాయితీ, సంప్రదాయాలను పాటిస్తూ మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి నెత్తిన అలంకరించిన బోనాలను ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో బయలుదేరారు. యువకులు, పెద్దలు మేళతాళాలు, డప్పు చప్పుళ్లతో ముందుకు సాగగా, జూబ్లీ పుర, సారధి నగర్ పురవీధుల్లో ఘనంగా బోనాల ఊరేగింపు నిర్వహించారు. అమ్మవారి నామస్మరణలు, భక్తుల జయజయధ్వానాలతో పరిసర ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.అనంతరం భక్తులు మున్నేటి నది ఒడ్డున వేంచేసి ఉన్న శ్రీ శ్రీ గంగాభవాని దేవాలయానికి చేరుకుని అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం జూబ్లీ పుర–సారధి నగర్ అధ్యక్షులు కన్నం రమేష్, ప్రధాన కార్యదర్శి గోధుమల శ్రీనివాసరావు, కోశాధికారి సోమనబోయిన కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గంగమ్మ బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, పంటలు బాగా పండి రైతులకు మేలు జరగాలని, వ్యాపారస్తులకు లాభాలు చేకూరాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. అదే విధంగా ఎలాంటి ప్రకృతి విపత్తులు, వరదలు సంభవించకుండా ప్రజలను చల్లగా కాపాడాలని, సమస్త జీవకోటికి ఆధారమైన నీరు కొరత లేకుండా చూడాలని గంగాభవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.నీరు ప్రకృతికి, జీవనానికి ఆధారమని, గంగమ్మ తల్లి ఆశీస్సులతో నదులు, చెరువులు, జలవనరులు సమృద్ధిగా ఉండాలని వారు ఆకాంక్షించారు. రైతులు సంతోషంగా ఉండి మంచి దిగుబడులు సాధించాలని, ప్రజలందరికీ జీవనోపాధి, ఆరోగ్యం, సుఖశాంతులు కలగాలని కోరారు.అదేవిధంగా మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను కాపాడుకుంటూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. గంగమ్మ బోనాల వంటి పండుగలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని తెలిపారు.జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో ఖమ్మం జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలని కోరారు. గంగమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన గంగపుత్ర సంఘం జూబ్లీ పుర–సారధి నగర్ సభ్యులను అభినందించారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు చేతి కృష్ణ, మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, మాజీ కౌన్సిలర్లు వంగాల వెంకట్, సింగం అంజయ్య, నాయకులు గోధుమల ఉపేందర్, కన్నం రాజేందర్, వడ్డెబోయిన బిక్షపతి, నరుగుల ఆనంద్, చేతి శ్రీనివాస్, కన్నం రవీందర్, పూజారి రాజు, సోమనబోయిన సత్యం, అంబటి రఘుబాబు, నరుగుల రవికుమార్, కన్నం నరేందర్, నరుగుల బలరాం శంకర్, కన్నం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.మహిళలు బోనాలతో, యువత డప్పు చప్పుళ్లతో, పెద్దలు భక్తిశ్రద్ధలతో పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో జూబ్లీ పుర–సారధి నగర్ ప్రాంతం పండుగ శోభను సంతరించుకుంది. గంగాభవాని అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రకృతి పచ్చగా కళకళలాడాలని భక్తులు ప్రార్థించారు.

# ధవళగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ భూమికి ఫెన్సింగ్



**కేశంపేట, ఆగస్టు 30, నేటి శుభోదయ :** మండల కేంద్రంలోని ధవళగిరి వెంకటేశ్వర స్వామి దేవాలయ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. దేవాలయానికి సంబంధించిన సర్వే నంబర్ 35లోని 5.20 ఎకరాల భూమిని పరిరక్షించేందుకు ఆదివారం ఫెన్సింగ్ పనులు చేపట్టారు. దేవాలయ భూమి భవిష్యత్‌లో ఆక్రమణలకు గురికాకుండా ఉండేందుకు ఈ చర్యలు చేపట్టడం పట్ల భక్తులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దేవాలయ చైర్మన్ గూడ రామ్మోహన్‌రావు, ప్రధాన కార్యదర్శి తలసాని పవన్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పిల్లి అమరేష్‌లు అందించిన ఆర్థిక సహకారంతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. గ్రామ సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో పనులు నిర్వహించారు. దేవాలయ భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా భూమికి రక్షణ కల్పించడంతో పాటు ఆలయ ఆస్తుల పరిరక్షణకు ప్రాధాన్యత ఇచ్చినట్లయిందని స్థానికులు పేర్కొన్నారు.దాతల సహకారంతో దేవాలయ భూమికి ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని భక్తులు, గ్రామ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రశంసించారు. దేవాలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు భవిష్యత్‌లో కూడా అందరూ సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మంచే కృష్ణయ్య, తలసాని రమణరెడ్డి, పోలెమని సతీష్, కడియాల అంజయ్య, నగేష్, సకాలి రాములు, రవీందర్, బోగ దశరథ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై చలో ఢిల్లీ బయలుదేరిన సిపిఐ నాయకులు.



**రాజేంద్రనగర్,ఆగస్టు 30 , నేటి శుభోదయ :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ)కార్యదర్శి కామ్రేడ్ నర్ర గిరి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కారానికై మోడీ అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 1న జంతర్ మంతర్ వద్ద జరుగు ధర్నాకు ఆర్ యాదగిరి,గిలక రాజు లతో కలసి ఢిల్లీ బయలుదేరినారు.దేశ్ కు బచావో మోడీకి హటావ్ అనే నినాదంతో దేశంలోని ప్రజలు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని అన్నారు.భారతదేశంలోని మోడీ ప్రభుత్వం నిత్యవసరల సరుకుల ధరలను ఆకాశాన్ని అంటుతున్నాయి.ఒకపక్క నిరుపేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడ్డదని మండిపడ్డారు.ఇప్పటికైనా దేశ ప్రజల కోసం పనిచేయాలని అన్నారు.

# మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి చేతుల మీదుగా నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ విలేజ్ కిచెన్ ఘనంగా ప్రారంభోత్సవం



**మీర్పేట్; ఆగస్టు,30, నేటి శుభోదయ :** లాభార్జనే ధ్యేయంగా కాకుండా, ప్రజల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ హోటల్ నిర్వాహకులు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మాజీమంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. గాయత్రి నగర్ ప్రధాన రహదారి లో హోటల్ యజమానులు బండారి మల్లేష్, విష్ణు, యాదయ్య లు నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ విలేజ్ కిచెన్ ను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..నేటి కాలంలో కల్తీ ఆహారం, నాణ్యత లేని నూనెల వాడకం వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యల బారిన పడుతున్నారని నాణ్యమైన వంటకాలను కస్టమర్లకు అందించాలన్నారు.వంటగది పరిశుభ్రత, తాజా కూరగాయల వాడకం, శుద్ధి చేసిన తాగునీరు అందించడం వంటివి యజమానుల బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పోరేషన్ బిఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు అరకల కామేష్ రెడ్డి, నాయకులు భీముడి జంగారెడ్డి, సిద్దాల భరత్, సాయి, నరేందర్, మహేందర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం

### - ముఖ్యఅతిథి ఖమ్మం నగర మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ





**ఖమ్మం, ఆగష్టు 30, నేటి శుభోదయ :** వాసన్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ పాల్గొని మాట్లాడారు. ప్రజలలో చాలామందికి నేత్రదానంపై అపోహాలు ఉన్నాయని దీనిపై అవగాహన లేదని సోషల్ మీడియాలో, మీడియా ద్వారా ప్రచారింప జేసి అవగాహన తీసుకురావాలని కోరారు . ఒక దాత ఇద్దరుకు దృష్టిని దానం చేయవచ్చు అని అన్నారు . కళ్ళు మన శరీరంలో అత్యంత విలువైన భాగం కాబట్టి వాటిని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని తదనంతరం నేత్రదానం చేయాలని సూచించారు . ఈ సందర్భంగా వాసన్ ఐ కేర్ హాస్పిటల్ డాక్టర్ కిషన్ , డాక్టర్ శివరాం , డాక్టర్ సృజన్ మాట్లాడుతూ వయస్సు , లింగ భేదం లేకుండా ఎవరైనా నేత్రదానం చేయవచ్చు . కళ్ళద్దాలు ధరించేవారు , మధుమేహం , అధిక రక్తపోటు మొదలైన సమస్యలతో బాధపడేవారు , కంటిశుక్లం శస్త్రచికిత్స చేయించుకున్నవారు కూడా కళ్ళను దానం చేయవచ్చు . ఎయిడ్స్ , రేబిస్ , హెపటైటిస్ బి/సి , సెప్సిస్ లేదా కొన్ని రకాల క్యాన్సర్లు ఉన్నవారు నేత్రదానం చేయడానికి అనర్హులు . మరణించిన తర్వాత 4 నుండి 6 గంటల లోపు కళ్ళను సేకరించాల్సి ఉంటుందని కావున వ్యక్తి మరణించిన వెంటనే స్థానిక ఐ బ్యాంకుకు సమాచారం అందించాలని కోరారు . నేత్రదానం ప్రాముఖ్యత చాలామందికి తెలవదని అన్నారు . కళ్ళు తొలగించడం వల్ల ముఖం వికృతంగా మారదు . లక్షలాది మంది భారతీయులు కార్నియల్ అంధత్వంతో బాధపడుతున్నారు . సేకరించిన కళ్ళు ద్వారా అంధత్వం ఉన్నవారికి అమర్చి వారికి చూపు ప్రసాదించవచ్చు అని పేర్కొన్నారు . నేత్రదానం చేద్దాం .. చూపును పంచుదాం ! అని అవగాహన ర్యాలీ ని జడ్పీ సెంటర్ వరకు నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మేనేజర్ మానుకొండ వీరభద్రం మరియు వాసవి ఐ కేర్ హాస్పిటల్ ఖమ్మం బృందం పాల్గొన్నారు .

## శంషాబాద్లో నంబర్ ప్లేట్ మార్చిన ఇన్నోవా పట్టివేత.




**రాజేంద్ర నగర్,ఆగస్టు 30, నేటి శుభోదయ :** ఇండియానా బేకరీ వద్ద ట్రాఫిక్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో నంబర్ ప్లేట్ మార్చిన ఇన్నోవా కారును గుర్తించమని .వాహనం అసలు నంబర్ టిఎస్ 34 టిఎ 1794 5,టీఎస్ 34ఎ 1794 పోలీసులు గుర్తించారు. చలాన్లు,ఈఎంఐ బకాయిలను తప్పించుకునేందుకే నంబర్ ప్లేట్ మార్చినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.వాహనం నడుపుతున్న వోర్సు రమేష్ను గుర్తించి,చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## దేవాలయ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం అందించిన బీజేపీ రాష్ట్ర నాయకులు : బుక్క వేణుగోపాల్



**రాజేంద్ర నగర్,ఆగస్టు 30, నేటి శుభోదయ :** శ్రీ పాశంబండ వీరాంజనేయ స్వామి వారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని,స్వామివారి ఆశీస్సులు పొందిన బీజేపీ రాష్ట్ర నాయకులు బుక్క వేణుగోపాల్,బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి,అనంత నాయుడు.ఈ సందర్భంగా బుక్క వేణుగోపాల్,పాశంబండ వీరాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కార్యక్రమాలకు రూ.5,00,000(ఐదు లక్షల రూపాయలు) విరాళంగా అందజేశారు.స్వామివారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరారు.

## బాహ్య మూల్యాంకన ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలి.

### - TPUS ఇందూరు



**నిజామాబాద్, ఆగస్టు30, నేటి శుభోదయ :** ప్రభుత్వ విద్యారంగాన్ని అనేక రకాల ప్రయోగాలతో మరింత సంక్షోభంలోకి నెట్టివేస్తున్నారని,1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాలను మండల వనరుల కేంద్రాల్లో బాహ్య మూల్యాంకనం చేయించాలన్న ప్రభుత్వ నిర్ణయం అనాలోచితమైనదని,ఇట్టి ఉత్తర్వులను వెంటనే ఉపసంవరించుకోవాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం TPUS అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు నల్ల కిషన్ రెడ్డి,డింగరి మధుసూదనా చారి డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు నాన్-డిటెన్షన్ విధానం అమలులో ఉన్నందున,సమ్మేటివ్ పరీక్షల్లో విద్యార్థుల ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం సరికాదన్నారు.ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా సమయం వివిధ శిక్షణలు,ప్రాజెక్టులు,రాతపనులు,ఇతర కార్యక్రమాల వల్ల తగ్గిపోతోందని పేర్కొన్నారు.ప్రాథమిక పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులు లేక ఒకరిద్దరు ఉపాధ్యాయులతోనే అన్ని సబ్జెక్టులు బోధించాల్సి వస్తోందని,విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించేందుకు ఎల్ఐపీ,ఎల్ఈపీ వంటి కార్యక్రమాలు నిర్వహించాల్సి వస్తోందని తెలిపారు.ఈ పరిస్థితుల్లో సిలబస్ పూర్తి చేయడమే కష్టంగా ఉన్నప్పుడు,బాహ్య మూల్యాంకనం పేరుతో ఉపాధ్యాయులను బోధనకు మరింత దూరం చేయడం విద్యార్థుల ప్రయోజనాలకు విరుద్ధమన్నారు.జవాబు పత్రాల మూల్యాంకనాన్ని సంబంధిత ఉపాధ్యాయులు తమకు లభించే సమయానుసారం నిర్వహించగలరని,బాహ్య మూల్యాంకనం వల్ల అదనపు పని భారం పెరగడంతో పాటు బోధనాభ్యసన ప్రక్రియకు ఆటంకం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే ప్రధానోపాధ్యాయులు అదనపు బాధ్యతలు,ఎంఈవో బాధ్యతలతో తీవ్ర పని భారాన్ని ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సిన సమయంలో ఇటువంటి అనవసరమైన విధానాలను ప్రవేశపెట్టడం వల్ల విద్యార్థుల అభ్యసనపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని TPUS నాయకులు తెలిపారు.కావున 1వ తరగతి నుంచి 9వ తరగతి వరకు సమ్మేటివ్ పరీక్షల జవాబు పత్రాల బాహ్య మూల్యాంకనానికి సంబంధించిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఒక్కటే మాట..మట్టా బాట

- సత్తుపల్లి రాజకీయాలలో ట్రెండ్ సెట్టర్
- సంప్రదాయ రాజకీయాలకు సవాల్
- నూతన శకానికి నాంది పలుకుతున్న దయానంద్
- నిత్యం ప్రజల్లో.. అనునిత్యం అభివృద్ధిలో
- నమ్మినవారికి అండగా నిలుస్తూ
- ఇచ్చిన మాటకు కట్టుబడుతూ
- నయా రాజకీయాలకు మోడల్ గా ముందుకు





**ఖమ్మం, తల్లాడ, ఆగష్టు 30, నేటి శుభోదయ :** గత కొంతకాలం వరకు పల్లె రాజకీయం అంటే పెద్దల పెత్తనంకే పరిమితమైనది.పై స్థాయిలో ఉండే లీడర్లు కింది స్థాయిలో నేతలను నియమించడం అన్ని పార్టీలలో ఆనవాయితీగా వస్తుంది.కుల సమీకరణలు,మతపరమైన ఓటు బ్యాంకులు,కుటుంబ వారసత్వం,భారీ పార్టీ యంత్రాంగం సత్తుపల్లి రాజకీయ చరిత్రలో గత కొంతకాలం వరకు విజయాన్ని నిర్ణయించాయి.కానీ ఇప్పుడు స్టార్టప్ సంస్థలు మార్కెట్ను ఎలా సవాల్ చేస్తున్నాయో అదే తరహాలో రాజకీయాల్లోనూ కొత్త కొత్త ప్రయోగాలు కనిపిస్తున్నాయి.రాజకీయాల్లోకి చాలామంది వస్తుంటారు,వెళ్తుంటారు.రాజకీయాలలో మార్పు అంటే కేవలం అధికారం,ఓట్లు మాత్రమే కాదు,రాజకీయాలలో ఒక నూతన ఓరవడిని సృష్టించడం.తన ఆలోచనతో మిగతా వారికి దారి చూపే నాయకుడు ఒక్కడే ఉంటాడు.ఆ ఒక్కడు అందరి లెక్క ఆర్థిక బలవంతుడు కాదు,రాజకీయ ఎత్తుగడలలో తెలపండిన రాజకీయవేత్త కాదు.పరుల సొమ్ముతో పూల పాన్పులు,డిజె సౌండ్లు, టపాసుల మోతలతో హంగుహార్పాటాలు సృష్టించి అరచేతిలో వైకుంఠం చూపించేవాడు రాజకీయ చాణిక్యుడు కాదు,వేగుల వలె మాయమాటల మాంత్రికుడు కాదు.ఆయనకు తెలిసిందల్లా మంచితనంతో ప్రేమను పంచడం.సొంత డబ్బుతో సేవ చేయడం.సామాన్యులకు సైతం అందుబాటులో ఉండటం.. ఆయన చేసిన సేవ,ఆయన మంచితనమే నేడు ఆయన కుటుంబ సభ్యురాలని ప్రజాప్రతినిధిగా ఎన్నుకుంది సత్తుపల్లి ప్రజానీకం.ఆయనే జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్టా దయానంద్ విజయ్ కుమార్.గెలిచాక నీతో నడిచే వాళ్ళ కంటే,గెలుపు కోసం నీ వెంట నడిచిన వారిని గుర్తుపెట్టుకో అనే నినాదంతో,ఇచ్చిన మాటకు కట్టుబడి,నమ్మిన వారికి అండగా నిలుస్తూ సరికొత్త రాజకీయాలకు మార్గదర్శిగా మారాడు దయానంద్ విజయకుమార్.గత కొంతకాలం వరకు ఎన్నికల సమయంలో మాత్రమే కార్యకర్తలకు,సామాన్యులకు ప్రజా ప్రతినిధులు అందుబాటులో ఉండేవాళ్ళు.గెలిచిన తర్వాత కార్యకర్తకు ఏదైనా సమస్య వచ్చి,తను గెలిపించుకున్న ప్రజాప్రతినిధిని కలవాలన్నా,ముందుగా లోకల్ లీడర్ ద్వారా మండల స్థాయి నాయకుడిని కలిసిన తరువాతనే ప్రజా ప్రతినిధిని కలుసుకునే అవకాశం ఉండే సంప్రదాయ రాజకీయానికి అలవాటు పడింది సత్తుపల్లి ప్రజానీకం.గతంలో నేరుగా ప్రజా ప్రతినిధితో ఫోన్లో సంభాషించే నాయకులు నియోజవర్గం మొత్తం మీద మూడంకెల సంఖ్య కూడా దాటకపోవచ్చు రాజకీయ అనేది విశ్లేషకులు అంచనా,కానీ నేడు చిన్న,పెద్ద అని తేడా లేకుండా కష్టం వచ్చిందని కాల్ చేస్తే వెంటనే స్పందించే నాయకులు మట్టా రాగమయి,దయానంద్ విజయ్ కుమార్ దంపతులు.కష్టపడి గెలిపించుకున్న నాయకుడు పుట్టినరోజు నాడో,పెళ్లిరోజు నాడో చూసి నవ్వితే చాలు అనుకున్న రోజు నుంచి నమ్మిన నాయకుడే మన ఫోటోను సైతం ఫోన్ స్టేటస్గా పెట్టుకుని శుభాకాంక్షలు తెలుపుతూ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల మనిషిగా పేరొంది నూతన ఓరవడిని సృష్టిస్తున్నాడు. చిన్న,పెద్ద అనే తేడా లేకుండా పార్టీ ప్రతిష్ట కోసం అనునిత్యం కష్టపడుతున్న వారికి అండగా నిలుస్తూ నవ శకానికి నాందిగా నిలుస్తున్నాడు దయానంద్.అదే సమయంలో పార్టీ ప్రతిష్టకు భంగం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదంటూ,తీరు మార్చుకోకుంటే కఠిన నిర్ణయాలు తప్పదంటూ ఒకటే మాట మట్టా బాట అంటూ ముందుకు సాగుతున్నాడు.విపక్ష పార్టీలే కాకుండా స్వపక్షంలోనూ ఆధిపత్య రాజకీయం కోసం అనేక అడ్డంకులు సృష్టిస్తున్న,అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం మార్గం చూపుతూ,తనను నమ్మిన వారిని విడవక నయా ట్రెండును ఫాలో అవుతూ యువ నేతలకు ఎందరికో రోల్ మోడల్ గా,ఎందరో యువ రాజకీయ నేతలకు ఆదర్శప్రాయుడిగా నిలుస్తున్నాడు నిఖార్స్ అయినా రాజకీయం చేస్తున్నాడు మట్టా దయానంద్ విజయకుమార్.

## ప్రజా సమస్యలపై ప్రత్యక్ష పోరాటం .. - అట్టేపల్లి రామప్రభు..

- **ఎం.ఎ.నగర్ కాలనీలో ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న రామప్రభు..**



**మియాపూర్ , ఆగస్టు 30, నేటి శుభోదయ** మియాపూర్ డివిజన్ ప్రజా సమస్య లపై జల మధ్యకు వెళ్లి వారి సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, వాటి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న అట్టేపల్లి రామప్రభు ఎం. ఎ.నగర్ కాలనీని సందర్శించారు.ఈ సందర్భంగా కాలనీ ప్రజలతో నేరుగా సమావేశమై, అక్కడ నెలకొన్న ప్రధాన సమస్యలపై చర్చించారు. ముఖ్యంగా డ్రైనేజీ, వీధి దీపాలు, రోడ్లు సమస్యలను స్థానికులు రామప్రభు దృష్టికి తీసుకువచ్చారు.ప్ర జలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించిన రామప్రభు , ప్రజల సమస్యలను కేవలం విని వెళ్లడం కాదు పరిష్కారం జరిగే వరకు ప్రజల పక్షాన నిలబడటమే నా బాధ్యత అని స్పష్టం చేశారు.కాలనీలోని సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రతి సమస్యకు పరిష్కారం చూపించే దిశగా తన వంతు కృషి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజల సమస్య లపై నిరంతరం స్పందిస్తూ, ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కోసం పనిచేయడమే తమ లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎం. ఎ నగర్ కాలనీ వాసులుఅనిల్ ముదిరాజ్, శరత్, యాదయ్య, దశరథ్, నరసింహ గౌడ్, , గణేష్ గౌడ్, సాకలి మారుతి , గురు పాండు, రామస్వామి, శంకర్ నాయక్, తిరుమల సాగర్, మహేష్.బి, పి. శ్రీనివాస్, రామ కృష్ణ,యాదయ్య, గోపాల్, బలరాజ్, నాని, కాసయ్య, వేణు గోపాల్ రెడ్డి, కురుమూర్తి, మహేష్ తది తరులు పాల్గొన్నారు.ఏ ఆర్ పి టీమ్ సభ్యులు అట్టేపల్లి పురుషోత్తము,అడప అజయ్, అట్టేపల్లి ప్రశాంత్, కడారి రాజు, ఎం. సాయి గౌడ్, కె. శ్రీను, టి. ప్రదీప్, శేఖర్ ముదిరాజ్,పల్లాపు శ్రీను, బి.నవీన్, ఎస్.శివ, ఎస్.గణేష్, టి.శ్రీకాంత్, మహేష్, కె.నాని, నరసింహ పి.వెంకట స్వామి, సత్యం, పవన్ చక్రవర్తి, ఎన్. చంద్రశేఖర్, పింటూ, తదితరులు పాల్గొన్నారు. ప్రజల మధ్యే ఉంటాం ప్రజల సమస్యలపై పోరాడుతము పరిష్కారం సాధించే వరకు వెనక్కి తగ్గం అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న డి ఎస్ ఆర్ కె ప్రసాద్ దంపతులు..



**మీయాపూర్, ఆగస్టు 30, నేటి శుభోదయ :** దొప్పలపూడి ప్రమీల– శ్రీనివాసరావు ల ఏకైక పుత్రుడు చిరంజీవి హరీష్ చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి పల్లవి దేవి వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొన్న ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి దోనేపూడి రమాదేవిలు . ఆదివారం రోజు తరంగ బాంక్వెట్ హాల్ , మియాపూర్ లో దొప్పలపూడి ప్రమీల– శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు వారి ఏకైక పుత్రుడు చిరంజీవి హరీష్,, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి పల్లవి దేవి ల వివాహ మహోత్సవ వేడుకలో పాల్గొని, వధూవరులను ఆశీర్వదించిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ వారి సతీమణి శ్రీమతి దోనేపూడి రమాదేవి దంపతులు, వారితో పాటు వీరమాచనేని లక్ష్మణరావు సతీమణి శ్రీమతి పద్మ,, యడ్ల శివశ్రీ వారి సతీమణి శ్రీమతి భార్గవి, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఇండ్ల స్థలాలు సాధనకై ఉద్యమానికి సిద్ధం

### - అక్టోబర్ 2 నుంచి కార్యాచరణ ప్రణాళిక కొనసాగింపు










**ఖమ్మం, ఆగస్టు 30, నేటి శుభోదయ :** జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు సాధనకై ఉద్యమానికి సిద్ధమని టి యు డబ్ల్యూ జె(ఐ జే యు) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ అన్నారు.ఆదివారం స్థానిక బైపాస్ మాంగళ్య ఫంక్షన్ హాల్‌లో సంఘం నగర కమిటీ అధ్యక్షులు చెరుకుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులకు పోరాటం నేర్పింది టి యు డబ్ల్యూ జె (ఐ జె యు ) సంఘమని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారా నికై ఉద్యమించేందుకు అక్టోబర్ 2 నుంచి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, బస్సు పాస్‌లు ఈ సంఘ పోరాటం ద్వారానే సాధ్యమైంది. జర్నలిస్టుల హెల్త్ కార్డులు కూడా ప్రభుత్వ ఉద్యోగుల హెల్త్ కార్డులు లాగానే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలో నగదు రహితం అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఐ జె యు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లజాల వెంకటరావు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు సాధనకై ఉద్యమించేందుకు జర్నలిస్టులందరూ సిద్ధం ఉన్నారని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని గత బిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని, తాము అధికారంలోకి వస్తే వెంటనే అర్హులైన జర్నలిస్టులు అందజేస్తున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలు సాధించేందుకై జిల్లా, నియోజకవర్గ మండల స్థాయి సమావేశాలు నిర్వహించి పోరాట ఉద్యమానికి సిద్ధం కావాలని జర్నలిస్టులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావులు మాట్లాడుతూ మన సంఘం జర్నలిస్టుల సంక్షేమ హక్కుల కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని, జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు తెప్పించేది,ఇప్పించేది మన సంఘమేనని పేర్కొన్నారు. ఏ హౌసింగ్ సొసైటీలో ఉన్న సభ్యులు అయినా బిపిఎల్ పరిధి లోకి రారు అని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, కాగా బి పి ఎల్ క్రింద జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వమని ఒక సంఘం వారు ప్రభుత్వాన్ని కోరడం ఎలా సహేతుకమవుతుందని ప్రశ్నించారు. జర్నలిస్టులందరూ తమకు హక్కుగా పొందాల్సిన ఇంటి స్థలం బదులు బిపిఎల్ కింద తక్కువ స్థలం ఇప్పించేందుకు ఒక సంఘం వారు ప్రభుత్వాన్ని వేడుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. హౌసింగ్ సొసైటీ చైర్మన్ కనకం సైదులు మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్లస్థలాలకై పోరాడుతున్న వారందరికీ తమ మద్దతు ఉందని, జర్నలిస్టుల హక్కుగా పొందాల్సిన 300 గజాల ఇండ్ల స్థలాలకు బదులుగా బిపిఎల్ క్రింద ఇండ్ల స్థలం జర్నలిస్టులకు ఇవ్వండని ప్రభుత్వాన్ని అడగడంలో ఉద్దేశం ఏమిటన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, సామినేని కృష్ణ మురారి, ఎల్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, వీడియో జర్నలిస్ట్ ఆలస్యం అప్పారావు, నాయకులు ఏలూరి వేణుగోపాల్ రావు, యెగినాటి మాధవ రావు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నామా పురుషోత్తంలు మాట్లాడగ, పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

## ప్రకృతి పిలుపు

**నేటి శుభోదయ :**

కొండ కొనల నడుమ కలల
సౌదాన్ని కట్టుకున్న దేశం
ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా
ఉన్న సుందర ప్రదేశం
ప్రపంచమే ఒక్కసారిగా
ఉలిక్కిపడేలా చేసింది
అక్కడ నదులు నిన్నటి వరకు
జీవనదులై ప్రవహించాయి
మరి ఎందుకో నేడు జలప్రళయమై
విరుచుకుపడ్డాయి
తలతిప్పేలోపే తరుముకొచ్చిన
ప్రవాహం
మాటచేప్పేలోపే ముంచెత్తిన జలవి
లయం
ఊళ్లను మింగాయి
ఇళ్లను కూల్చాయి
కుటుంబాలను చిదిమేశాయి
శవాల దిబ్బగా మార్చేశాయి
నిన్న ఇల్లు ఉన్న చోట ఈ రోజు
శిథిలాలు
నిన్న నవ్వులు విరిసిన చోట ఈ
రోజు నిశ్శబ్దం
నిన్న మనుషులు నడిచిన దారుల్లో
ఈ రోజు మట్టిదిబ్బలు
శిథిలాల మధ్య బిడ్డ కోసం వెతుకు
తున్న తల్లిచూపులు
తిరిగిరాని తండ్రి కోసం చిన్నారుల
పడిగాపులు
బంధువుల జాడ కోసం కన్నీటితో
ఎదురు చూపులు
ఎటుచూసినా మృతదేహాలను తడు
ముతున్న చేతులు
ఎవరు ఎక్కడో తెలియదు.. ఉన్నారో
లేదో తెలియదు
ఆచూకీ కోసం అభాగ్యుల ఆర్తనా
దాలు
గుండెలని పిండే కన్నీటి వేదన
రోదనల దృశ్యాలు
మనసులను కకావికలం
చేస్తున్నాయి

మానవ తప్పిదాలతో మసకబారిన
ప్రకృతి ముఖం
వికాసం పేరుతో అంతా విధ్వంసం
చెట్లను నరుకుతున్నాం
నీడను కోల్పోతున్నాం
నదులను కలుషితం చేస్తున్నాం
నీటి కోసం అలమటిస్తున్నాం
అందుకే ఆకాశం ఆగ్రహిస్తోంది
నేలతల్లి కంపిస్తోంది
సముద్రం సరిహద్దులు దాటుతోంది
గాలి తన గమనం మార్చుకుం
టోంది
ఇది మనిషి మనుగడకు మోగే
మృత్యుఘంటికే

ఇది కేవలం ఒక దేశం ఎదుర్కొనే
విపత్తు కాదు
ప్రపంచ మానవాళికి పొంచివున్న
పెను పరీక్ష
మనుషులను ప్రకృతి మౌనంగా
భరిస్తూనే ఉంది
తప్పిదాలకు తీర్పు రాసుకుంటూనే
ఉంది
ఇదంతా ప్రకృతి ప్రతీకారం కాదు
మనిషి నిర్లక్ష్యానికి ప్రకృతి
హెచ్చరిక

ప్రకృతిని జయించాలనుకోవడం
కాదు
ప్రకృతితో కలిసి జీవించడం
నేర్చుకుందాం



**ఉప్పుల వెంకన్న**
**(ఎంఏ.బిఈడి )**
**కవి &రచయిత**

## దేవస్థానంలో భక్తులకు అన్నదానం..

**దేవరకద్ర, ఆగస్టు 24, నేటి శుభోదయ :** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఈశ్వర వీరపయ్య స్వామి దేవస్థానంలో సోమవారము భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రావణమాసంలో రెండవ సోమవారం సందర్భంగా గ్రామానికి చెందిన కురువ లక్ష్మమ్మకుమారుడు కురువ శీను నాగ లత దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వారము భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం వస్తున్నది అని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు సిబ్బంది వారు పాల్గొన్నారు.



Printed Published and Owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao, RNI Title Code :- RNI TELTEL/2024/89620